ఉత్తమమైన రకము ! చౌకధర !
నిప్పు పెట్టెలు
మంచికమిషనుతో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది వేకెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE

ఆంధ్రపత్రిక.

316765

72 మర్‌ఫీ రేడియోలు
గుంటూరులో వున్నవి.
మర్‌ఫీ రేడియో
ఆధిక్యతనుగమనించండి:
విక్టరీ స్టోర్సు
మెయిన్ బజారు-గుంటూరు.
రౌండ్ స్పీకర్లు అద్దకు యివ్వబడును.

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 33 No. 302 WEDNESDAY 26th MARCH 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

భారతదేశ పరిస్థితులు చక్కబడితే అధికారదత్తతలో ఆలస్యం ఉండదు

మార్చిలోగా పార్లమెంట్‌లో బిల్లు ప్రతిపాదన

లండన్, మార్చి 23 : భారతదేశనూతన రాజప్రతినిధి వైకౌంటు మౌంట్‌బాటన్‌కు పార్లమెంటు సభ్యులసేకమంత సభాశీర్వాదాలను తంతి వార్తలద్వారా తెలియజేసినారు.

బ్రిటిషువారు భారతదేశానికి అధికారము 14 మాసాల తరువాత యివ్వడానికి ఒక బిల్లును పార్లమెంటువారు అంగీకరించేటందుకు వచ్చే మార్చి మాసంలో తయారు చేయవలసి వుంటుంది. అందుకు యిప్పటి నుంచి కార్యకలాపము ఆరంభము కావలెను. ప్రస్తుత స్థితిగతులలో ఆబిల్లుస్వరూపము క్రిస్టమసు లోపల బయట పడదని అనిపిస్తూవుంది. అయితే భారతదేశములో పరిస్థితులు యీలోపల చక్కబడేట్లయితే అధికారాన్ని భారతీయులకు ఇచ్చివేయడములో ఆలస్యము ఉండదని విమర్శకులు అంటున్నారు.

భారతదేశములో ఏ విధమయిన రాజ్యాంగ విధానాన్ని భారతీయులందరున్నూ అంగీకరిస్తారో, అదితెలిసే పర్యంతమున్నూ అధికారాన్ని భారతీయులకు ఇచ్చివేసే విషయములో ఏవిధమయిన శాసనము పార్లమెంటులో ప్రవేశపెట్టేదిన్నీ ఊహించలేమని రాజకీయ వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. బ్రిటిష్ పార్లమెంటులో బిల్లులను తయారుచేసే ముసద్దీలు కొంతకాలము పోతేనేతప్ప బిల్లును తయారు చేయలేరని కూడా తెలుస్తూంది.

బిల్లు ముసాయిదాను తయారు చేయడములో భారతదేశంతో సంబంధము ఉన్న అన్నిశాఖలవారున్నూ ఆ ముసాయిదాను పరిశీలిస్తారు. వారు అందరున్నూ అంగీకరించిన తరువాత ఆ బిల్లును పార్లమెంటువారి ఎదటవుంచుతారు. 1935 వ సంవత్సరపు శాసనాన్ని మార్చివేయడముగా ఓట్లు ఉంటుందనీ ఐతే అందుకుతోడుభారతీయులకుఅధికారాన్ని ఇచ్చేషరతులున్నూ ఆ బిల్లులో చేరుస్తారని కొంతమంది రాజకీయ వేత్తలు అంటున్నారు. బిల్లుతయారు అయిన తరువాత కామన్సు సభలోనూ ప్రభువుల సభలోనూ ఆ బిల్లును గురించి సభ్యులు చర్చిస్తారు. అయితే ఈ బిల్లు విషయములో చర్చఅంతాకూడా సాంకేతిక విషయాలను గురించి జరుగుతుందని అందులో ముఖ్యముగా అధికారాన్ని నిర్ణీత దినానికి ఇచ్చివేసే విషయాన్ని గురించే యెక్కువగా యిటీవల పార్లమెంటులో చర్చ జరిగినట్లుగా చర్చజరుగుతుందని విషయజ్ఞులు అంటున్నారు. అధికారాన్ని ఇచ్చివేయడానికి చివరకు సార్వభౌములున్నూ అనుమతి ఇవ్వవలెను.

ఢిల్లీవిమానాశ్రయంవద్ద కొత్తవైస్రాయి మౌంట్‌బాటెన్, దంపతులు: పండిట్ నెహ్రూతో వైస్రాయి ఇష్టాగోష్టి.

ఫ్రాన్సుకు బ్రిటిష్ సహాయం

లండన్, మార్చి 24 : ఇండో-చైనా యుద్ధనిర్వహణకంటూ ఫ్రాన్సుకు బ్రిటన్ ప్రత్యేకం యెలాంటి సహాయంచేయలేదని వుడ్రోవాట్ కామన్సులో అడిగిన ప్రశ్నకు సమాధానంగా మాక్మిల్ తెలియజేశాడు.

ఇండొనీషియా ఒడంబడికపై సంతకాలు

బటేవియా, మార్చి 25 : "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీషియా" ఒడంబడికపై నేడు ఉదయం సంతకాలు జరిగినవి.

ఇరాన్ సరిహద్దున ఇరాక్ సేనలు

బర్జానీ కొండజాతులతో జరిగిన సంఘర్షణలో పర్షియాకు విపరీత నష్టం

టెహరాన్, మార్చి 24 : ఇరాక్-ఇరాన్ సరిహద్దున ఇరాకీ సైనిక సమీకరణ జరుగుతూఉన్నట్లు తెలుస్తున్నది. ఇరాన్ ప్రభుత్వసేనలకూ బర్జానీ కొండజాతుల వారికీ జరిగిన సంఘర్షణవల్ల ఏర్పడిన స్థితిగతుల పరిశీలించడానికి ఆ ప్రాంతాల ఇరాకీ విమానాలు తిరుగుతూ ఉన్నవి. అచటి పరిస్థితులు ఎలాఉందీ చెప్పనిరాకరిస్తున్నారు ఇరాన్ సైనికోద్యోగులు. కాని ఈ సంఘర్షణజరిగి వారంరోజులు అయిందనీ అందులో 100 మంది సైనికులు 3 గ్రుగు ఉద్యోగులూ మరణించారనీ ఆ ప్రాంతంనుంచి వచ్చినవారు చెప్పారు.

ఫిబ్రవరి 22 నుండి ఇరాన్ సేనలు బ్రెజీనీ కొండజాతులవారిని ఇరాక్ సరిహద్దు వైపుకు తరుముతూ ఉన్నారనీ, ఉన్నట్లుండి ఈ జాతులు ఉత్తరంగా రష్యా సరిహద్దు వైపుకు పోతూఉన్నవని తెలుస్తున్నది. ఇరాన్‌సేనలు ఈ సందర్భంలో ఆ జాతులను ప్రతిఘటించినట్లున్నూ, అంతట తీవ్ర సంఘర్షణలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఇరాన్ పరిస్థితులను పరిశీలించేందుకు శాసనసభ ఒకమాసం రోజుల్లో సమావేశమౌతుంది. రష్యాకు ఇరాన్‌లో చమురు సౌకర్యాలు కలిగించడానికు లేదా అనే విషయం ఈ సమావేశంలో చర్చకువస్తుంది. ఇరాన్ ధనిత్వం అంతా ఈ నిర్ణయం మీదనే ఆధారపడి ఉంటుంది.

జనరలిస్సిమో స్టాలిన్‌తో బెవిన్ సంప్రతింపులు

మాస్కో, మార్చి 24: బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ ఈరాత్రి జనరలిస్సిమో స్టాలిన్‌ను క్రెమ్లిన్‌లో కలుసుకున్నాడు. వారేయే విషయాలు చర్చించారో ఎవరికీ ఏమీ తెలియదు. దెన్నాళ్ళక్రితం తాను స్టాలిన్‌ను సందర్శింపదలచితినని బెవిన్ సోవియట్ విదేశాంగమంత్రి మూలటాఫ్‌కు తెలియజేశాడు. ఆయన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. బెవిన్ స్టాలిన్‌ను సందర్శించడం కేవలం లాంఛనప్రాయమే అని బ్రిటిషు రాయబార కార్యాలయంవారు అన్నారు.

పాలస్తీనాలో శాంతిభద్రతల రక్షణ

బ్రిటిష్ ప్రభుత్వానికి అమెరికా సలహా

లండన్, మార్చి 24 : పాలస్తీనాలో శాంతిభద్రతల కాపాడడం నిమిత్తం ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ఏమి ఏర్పాట్లుచేయాలి? మొదలైన విషయాలను చర్చించే నిమిత్తం పాలస్తీనాలోని బ్రిటిషు హైకమీషనర్ సర్ అలన్ కన్నింగ్‌హామ్ ఇక్కడికి వస్తున్నారు. వారి రాత్రి అచటి బ్రిటిషు సేనానితో సహా పాలస్తీనానుండి బయల్దేరారు. పాలస్తీనాలో సైనికశాసనం ఉపసంహరించుకోవడంవల్ల, అచట పరిస్థితులు శాంతించడంవల్ల కన్నింగ్‌హామ్ ఈ ప్రయాణం చేయడానికి వీలైంది.

ఐక్యరాజ్య సమితికి నివేదించుటకు పూర్వము పాలస్తీనా సమస్యా పరిష్కారానికి మరొక ప్రయత్నము చేయవలసిందిగా అమెరికా బ్రిటిషు ప్రభుత్వానికి సలహా ఇచ్చింది.

"ప్రపంచంలో రాజకీయదాస్యంతోపాటు ఆర్థికదాస్యమూ అంతరించాలి"

అఖిలఆసియామహాసభలో పండిట్ నెహ్రూకర్తవ్యబోధ

న్యూఢిల్లీ, మార్చి 24 : అఖిలఆసియా మహాసభ ద్వితీయదిన సమావేశాంతాన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు :

ఈ విశాల భూఖండంలో నివసిస్తున్న మనం ప్రాదేశికంగాను ఇతరవిధాలుగాను విభక్తం అయిఉన్నప్పటికీ, సహజసిద్ధంగా మనదేశాలలో ఒక ఐక్యత మన ఆశయాలక్ష్యాలలో ఒక సాదృశ్యము ఉన్నవని మనమీ రెండురోజుల్లోనూ గాఢంగా అనుభవించాము.

ఆసియా ఐక్యతఅనే ఈ మహత్‌లక్ష్య సాధనవల్ల ప్రపంచశాంతి అనే మహత్తరాశయము సిద్ధించగలదని అశిస్తున్నాను.

ముందుగు ఆసియా స్వసౌభాగ్యం కోసం యూరపును బలిగొంటుందని ఎవరైనా భావించినట్లయితే అది పట్టిఅపోహ అనే నేను చెప్పగోరుతున్నాను. ఎందువల్లనగా యూరపు పతనమైపోతే, ఆసియాకూడా దానితోపాటు అధఃపాతాళానికి అణగారిపోతుంది. కాబట్టి మన మిప్పుడు ఆసియా ప్రజల స్వాతంత్ర్య పురోగమనాల గురించి ఆలోచిస్తున్నామంటే, ఇతర భూభాగాలలో ఉన్న ప్రజలయొక్క స్వాతంత్ర్య సౌభాగ్యాలను వాంఛించమని కాదు. ఇకమీదట, ఇతరజాతుల కడుపుకొట్టి తనకడుపు నింపుకుంటామని చూచే ఏజాతీ ఏదేశమూ నిలవజాలదు. కొన్ని విశిష్ట గుణాలు వాటికితోడు అపూర్వమైన అవకాశాలు లభించినందువల్ల యూరప్ ప్రజలు ఇంతకాలమూ ఐశ్వర్య సౌభాగ్యాలను అనుభవించగలిగారు. వారికందుకు అవసరమైన గుణాలున్నవి; అందువల్లనే వారు కృతకృత్యులు కాగలిగారు. అయితే వారికిసౌభాగ్యం అంతా కేవలం వారి విశిష్ట గుణ సంపత్తువల్లనే లభించిందని కాదు; చాలవరకూ తమ అధీనం కింద ఉన్న వలసదేశాలను కొల్లగొట్టి దోచుకుంటున్నందువల్లనే వారి సంపన్న స్థితికి రాగలిగారు. కాని ఇప్పుడు ఆరోజులు గతించినవి; యూరప్‌లోగాని ఇతరత్రగాని ఏదేశమూ స్వసౌభాగ్యంకోసం ఇతర దేశాలను పీడించగల రోజులు పోయినవి. అదీగాక ఇప్పుడు అవసరం కూడా లేదు! ఎందువల్లనంటే, ఇప్పుడు విజ్ఞాన పురోగమనంవల్ల మనమెక్కడాలేమి. అసాధ్యమేదీ లేకుండా, యావత్ప్రపంచాన్నీ సౌభాగ్యవంతం చేయగల స్థితిలో ఉన్నాము.

నేడు యూరప్‌లోని అనేక దేశాలలో, సరదేశ దాస్యమనే పునాది పై నిర్మింపబడిన ఆర్థికవ్యవస్థలున్నవి. ఈ దేశాలు దురదృష్ట వశాత్తు కాలగతి గ్రహించలేక, ఇప్పటికీ ఆ పాత వ్యవస్థలనే పట్టుకొని వేళ్లాడు తున్నవి. కాని ఇది కాలానికి ఎదురీత అనీ, నిష్ఫల ప్రయాస అనీ, వారు గ్రహించలేక పోతున్నారు. ఈ సమస్య లన్నింటినీ ఇప్పుడు ఒక నూతన దృక్పథంతో పరిశీలించాలి. యావత్తు ప్రపంచముయొక్క యుజీవిత ప్రమాణాలను ఉద్ధరించడానికి ప్రయత్నిసేనే ఏజాతైనా నేడు నిలవగలగుతుంది. పరదేశ రాజకీయ దాస్యం ద్వారా స్వకీయ శ్రేయస్సును సాధించ లేమని మొత్తంమీద ప్రపంచం అంతా ఇప్పుడు గ్రహించిందనే చెప్పవచ్చును. కాని రాజకీయ దాస్యం ఎంత అవాంఛనీయమో, ఆర్థికదాస్యం కూడా అంత అవాంఛనీయమే నన్న విషయం మాత్రం ఇప్పటికి తగినంత విస్పష్టంగా గుర్తించబడలేదు. ఒక దేశం మరొకదేశం మీద ఆర్థికంగా అధికారం చలాయిస్తున్నంతవరకూ ప్రపంచంలో ఈ సంఘర్షణలు తప్పవు. ఇప్పటివరకు అవలంబించిన పురాతన దృక్పథానికి భిన్నమైన ఒక నూతన దృక్పథంనుంచి ఈ సమస్యను యోచించాలి; ఈ సంఘర్షణలను తుడుముట్టించడానికి ఒక నూతన పరిష్కార

(2 వ పేజీ చూడుడు)

రాజీనామాకారణాల వివరిస్తూ అసెంబ్లీలో ప్రకాశంగారి ప్రకటన

మద్రాసు నాయకత్వం గురించి వివిధవర్గాలు చేసిన ప్రయత్నాల వివరణ

మద్రాసు, మార్చి 25 : నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నల అనంతరం మాజీ ప్రధాని ప్రకాశం పంతులుగారు తమ రాజీనామా కారణాలను వివరిస్తూ ఒక దీర్ఘమైన ప్రకటనచేశారు. వారి ప్రకటన పూర్తిగాక పూర్వమే సప్లిమెంటరీ బడ్జెటును ప్రవేశపెట్టవలసి వచ్చింది. ప్రకాశంగారు రేపు తమ ప్రకటనను పూర్తి చేస్తారు. ఆరుగురాల సుబ్బరాయన్‌గారు సమాధానమిస్తారు. ప్రకాశంగారు అసెంబ్లీలో ప్రవేశిస్తూంటే సభ్యులు, ప్రేక్షకులు అంతా ప్రకాశానికి జై అని నినాదాలు చేసినారు. (ఈ వివరాలు విడిగా ప్రకటింపబడినవి). సరిగ్గా పన్నెండు గంటలకు ప్రకాశంపంతులుగారు ఈ విధంగా తమ ప్రకటనను ప్రారంభించినారు :

"ఈ ప్రధానిపదవి యెంతో భ్రమసి సంపాదించవలసింది కాదు. కాంగ్రెసువారు జెయిల్లలోనుండగనే రాష్ట్రనాయకత్వంగూర్చి పోటీ బయలుదేరింది. కాంగ్రెసువారుగూడ మనమ్యహత్రులే గనుక అది సహజమే. ముందు రాబోయే ఎన్నికల విజయం మనసులో పెట్టుకొని, ఎన్నికలకు పూర్వం జెయిలులోనే స్థానములు వేశారు. ఈ విషయాలన్నీ చెప్పకుండిన బాగుండును. కాని సభవారు, సేనెట్లు మంత్రివర్గం ఎర్పరచితినో, ఎట్లు ఖాళీచేసితినో తెలుసుకొనుటకు, కుతూహలపడుచున్నారు కనుక, నాకూ చెప్పాలని తోచింది. జెయిళ్ళకుపోయిన అనుభవజ్ఞులయినందున, స్వార్థరహితం అలవడవలసింది. లేదా తీవ్ర పోటీయైనా లేకుండు స్వభావం కలుగవలసింది. 26 సం॥ కాంగ్రెసు ఉద్యమంవలన కాంగ్రెసు వారికేగాక, బయట ప్రజలకుగూడ క్రమశిక్షణ అలవడి, శక్తివంతమగుటచేతనే, బలవత్తరమగు బ్రిటిషు అధికారం తొలగించ వీలుండేది. అట్టిక్రమశిక్షణా బలంవల్లనే 1937 లో ఎన్నికలందు విజయమొంది 2 సం 6 నెలలు కాంగ్రెసు మంత్రివర్గాలు రాజ్యమేలినవి. తరువాత సుర్లా కాంగ్రెసువారు జెయిలుకి వెళ్లడం, తిరిగి బయటకు రావడం వివరాలన్ని యిక్కడ చెప్పవక్కరలేదు. రెండోసారి జెయిళ్లలోనుండగనే, విదుదల కాకముందే, అసెంబ్లీలో పార్టీనాయకత్వానికి పోటీ ప్రారంభమయింది. నేను ఎవ్వరిని నొప్పించదలచుకోలేదు. ఎవరిని చీకుపెట్టి చెప్పదలచుకోలేదు, కాని జరిగిన సంగతి

(3 వ పేజీ చూడుడు)



"వెనుకటి ప్రభుత్వం ఇప్పుడు లేదు"

అసెంబ్లీలో సభానాయకుడు శ్రీ సుబ్బరాయన్ ప్రకటన

మద్రాసు, మార్చి 25: నేడు అసెంబ్లీలో ప్రశ్నలకాలమున గుంటూరు జిల్లాలో కొన్ని మంచి గ్రామములోని హరిజనులను పోలీసులు చాల కష్టపెట్టుచున్న విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తి అందియున్నదనియు ఆ విషయమై తీసుకొనవలసిన చర్యను ప్రభుత్వం ఆలోచిస్తున్నదనియు శ్రీ ఎన్. నాగప్ప ప్రశ్నకు సమాధానంగా డా॥ సుబ్బరాయన్ గారు చెప్పారు. హరిజనులు యీ విధంగా బాధలకు గురికాకుండా చేయడానికి వెనుకటి ప్రభుత్వానికి విజ్ఞాపన చేయబడెనని శ్రీ నాగప్పగారు అనగా వెనుకటిప్రభుత్వం యిప్పుడు లేదని సుబ్బరాయన్ గారు చెప్పారు. హరిజనులు యీవిధంగా యిడుములకు గురికాకుండా చేయడానికి ప్రభుత్వం పూనుకొనునా యని తిరిగి నాగప్పగారు ప్రశ్నింపగా సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తామని డా॥ సుబ్బరాయన్ గారు సెలవిచ్చారు.

నెల్లూరులో కత్తులు దొరకడం

నెల్లూరులో కొందరు ముస్లిముల యిండ్లలోను, ఒక బావిలోను 6-12-1946 వ తేదీని 5,324 కత్తులుబాకులు గల 11 పెట్టెలు పోలీసులకుదొరికిన మాట నాస్తవమని డా॥ సుబ్బరాయన్ గారు యం. ఏ, ఈశ్వరన్ గారి ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఆ ఆయుధాలు ముస్లిముల యింట్లలోఎవరైనా ఉంచారాయనీ. అని ఎక్కడనుండి నచ్చాయనీ రఫీఉద్దీన్ అన్వారీగారు ప్రశ్నించగా పూర్తి వివరాలు తెలిసినమీదట సమాధానాలు యివ్వసాధ్యమగునని డా॥ సుబ్బరాయన్ గారు చెప్పారు.

ప్రజాపరిషత్ సభ్యత్వానికి 4 మంత్రుల రాజీనామా

చెన్నపట్నం, మార్చి 25 : చెన్నరాష్ట్ర శాసనసభ నుంచి ప్రజాపరిషత్తు సభ్యులుగా లోగడ ఎన్నికయై కొత్తగా మంత్రులయిన గోపాలరెడ్డి, చంద్రమౌళి భక్తవత్సలం, సుబ్బరాయన్ గార్లు నలుగురూ ప్రజాపరిషత్తు సభ్యత్వానికి రాజీనామాయిచ్చి, వేరేవారికి ఆ స్థానాలు యివ్వడానికి అవకాశం ఇస్తారని తెలుస్తున్నది.

క్రిమియా సమావేశంలో జరిగిన రహస్య ఒడంబడికల వెల్లడిస్తామని బ్రిటిష్ మంత్రి ప్రకటన

మాస్కో, మార్చి 24 : ఆస్ట్రియా నుండి ఏవిధమైన నష్టపరిహారములను పుచ్చుకొనకుండుటకు రష్యా, అమెరికా, బ్రిటన్‌లు ఒప్పందమైనట్లు విదేశాంగ మంత్రుల డిప్యూటీ సమావేశంలో వెల్లడైంది. వీరు ఆస్ట్రియా ఒడంబడికను చర్చిస్తున్నారు. ఇది రహస్య ఒప్పందం అనీ, 1945 వ సంవత్సరంలో పాట్స్‌డామ్‌లో జరిగిన సమావేశంలో జరిగిన రహస్య ఒడంబడిక అనీ నేడు వెల్లడి అయినది.

యాల్టాలో జరిగిన రహస్య ఒడంబడిక

విన్‌స్టన్ చర్చిల్, ఫ్రాంక్లిన్ యూజీన్ బట్టు, జోసెఫ్ స్టాలిన్‌లకు యాల్టాలో కుదిరిన ఒడంబడికను, అందుకు సంబంధించిన ఇరవై పత్రాలను బహిరంగం చేయుటకు బ్రిటిషు ప్రభుత్వము నిశ్చయించినట్లు హెక్టర్ మెక్నీల్ సోమవారం కామన్సు సభలో ప్రకటించాడు.

యాల్టాలో జర్మనీ పరిహారములు కల్గించు విషయమై జరిగిన రహస్య ఒడంబడికలో యుద్ధఖైదీలచే కూలీ చేయించుకోవడానికి సంబంధించిన షరతు ఏమైనా ఉన్నదా అని కార్మిక పక్ష సభ్యుడు మైకల్ ఫుట్ ప్రశ్నించాడు. రహస్య ఒడంబడికలు ఇప్పటికి రెండో మూడో బయల్పడినవనీ, ఇంకా ఇలాంటివి ఎన్ని ఉన్నవనీ మైకల్ ఫుట్ అడిగాడు.

ఈ ప్రశ్నలకు సమాధానంచెప్తూ అన్ని ఒప్పందాలనూ బహిరంగపరచడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదనీ, యాల్టాఒడంబడికలో జర్మను యుద్ధఖైదీలకు సంబంధించిన విషయాలు ఉన్నవనీ మాక్మిల్ తెలియజేశాడు.

"రహస్య ఒడంబడికలు అంటూ ఏమీ లేవని మాజీ విదేశాంగమంత్రి మాజీప్రధాని కూడా లోగడ ప్రకటించి ఉన్నారుగదా బ్రిటిషుప్రభుత్వం అలాంటి ప్రకటనను ఎలా చేయకలిగింది" అని కార్మికపక్ష సభ్యుడు రిచర్డ్ స్టాట్స్‌గారు ప్రశ్నింపగా లాను ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించిన నాటికి భాగ్యవశాన్నీ మాక్మిల్ బదులు చెప్పినారు.

చైనా ప్రభుత్వంలో మార్పులు

నాన్‌కింగ్, మార్చి 24: కామింటాంగ్ కేంద్ర కార్యవర్గంవారు "సుప్రీమ్ నేషనల్ డిఫెన్సు కవున్సిల్"ను రద్దుచేయడానికి అంగీకరించినారు. చైనాప్రభుత్వములో అధికారము అంతా డిఫెన్సుకవున్సిల్ వారి చేతులలో ఉంటూ ఉంది. ఈడిఫెన్సు కవున్సిల్‌ను రద్దుచేయడమే కాకుండా స్టేటుకవున్సిల్‌కు సభ్యులను నామినేటు చేయడమున్నూ స్టేటు కవున్సిల్ ఉపాధ్యక్షుడిని నెలకొల్పడమున్నూ మాని వేయవలెనని తీర్మానించినారు.

సుప్రీమ్ నేషనల్ డిఫెన్సుకవున్సిల్ వారు జేసేవ్యవహారాలను అన్నిటిని ఇకనుంచి కొమింటాంగ్ సెంట్రల్ పొలిటికల్ కవున్సిల్ వారే నిర్వహిస్తారు. ప్రభుత్వ వ్యవహారాలను స్టేటుకవున్సిల్‌వారు నిర్వహిస్తారు.

"కోప్రాన్"
ఇండియాలో ముఖ్యమైన స్వదేశీ టూత్ పేస్టు
KOPRAN
కోప్రాన్ కెమికల్ కంపెనీ, బొంబాయి.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు :
బిటియా బల్ మర్చంట్సు ఏజన్సీ- 99-A, ఆర్మీనియన్ వీధి.

భారత లక్ష్మీ బ్యాంకు లి॥
హెడ్ ఆఫీసు:-మచిలీపట్నం.
బ్రాంచీలు:-కాకినాడ, గవర్నరుపేట (బెజవాడ), రామారావుపేట(కాకినాడ) బొబ్బిలి, బెజవాడ, కడియాల, గూడూరు, నరసాపురం, నూజివీడు, రాజోలు.
మద్రాసు 15-ఎ, ఆర్మీనియన్ వీధి,
ఛైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు- రాజా ఆఫ్ బొబ్బిలి, K. C. I. E.,
సీజన్ డిపాజిట్లు
3 నెలలు 6 నెలలు వాయిదాలో, 30-9-47 దేనికి మించకుండా
సాలుకు 3% నెలవులు 3½% వడ్డీతో అన్ని బ్రాంచీలలోను అంగీకరించబడును.
వివరములు ఏ బ్రాంచీలోనైనా తెలిసికొనవచ్చును

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ చైత్ర శు॥ చవితి

1947 సం॥ మార్చి 26 బుధవారం

బు॥ చవితి సా॥4-38 ఫర ప 11-9 వర్జ్యం రా॥ 10-38 ల 12-6 కు.

శు॥ పంచమి మార్చి 27 గురువారం

సు॥ పంచమి ప 2-49 కృ ప 10-6 వర్జ్యం రా॥ 1-16 ల 2-48 కు.

ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ చైత్ర శు॥ చవితి

బుధవారము

ఆసియా నాయకత్వం

మొన్న ఆదివారమునాడు ఢిల్లీ పురాణకిల్లాయందు ప్రారంభమైన ఆసియా సామరస్యసభ ప్రాథమిక సమావేశము అతి జయప్రదముగ ముగిసినది. ప్రపంచ ఇతిహాసములో ఈ మహాసభ ఒక ప్రధాన ఘట్టముగ వెలయగలదు. ముప్పది దేశముల పక్షమున రెండువందల యాభైమంది ప్రతినిధులు పాల్గొనిరి. వారందరూ కూడ ఏకకంఠమున ఈసభ ఆవశ్యకతను ఉద్ఘాటించిరి. భారతదేశ ప్రతినిధులందు చేరక లీగు బహిష్కరించి నప్పటికి, సభ శోభకుగాని, విజయవంతముగా జరుగుటకు గాని అంతరాయము కలుగలేదు. భారతదేశ ఆంతరంగికసమస్య కారణముగా ఆసియా దేశముల సభను జరుపుట కిది అదను కాదని లీగు తెలిపినది. తన ప్రాముఖ్యతను వెళ్ళబెట్టుకొనుటకు కాంగ్రెసు ఈ పన్నాగమును పన్నినదనినది. కాని వారి నిందలను ఏ దేశ ప్రతినిధి గమనించుట గాని లెక్కచేసినట్లు గాని లేదు. పైగా అరబ్బు దేశములు లీగు కార్యదర్శి అజాంపాషా ఈ సమావేశమును ప్రస్తుతించెను. ఈజిప్టు,ఆఫ్‌గను, ఇరాక్ మొదలైన దేశముల ప్రతినిధులుసభయందు పాల్గొనుట, ముస్లిములీగు ప్రచార మొనర్చినట్లుగ ఈ సమావేశము కాంగ్రెసు ఏర్పరచిన నాటకము కాదని ఆసియాదేశములన్నియు కూడ ఈ విధమైన సభ అవసరమని అభిప్రాయపడుచున్నట్లు వ్యక్తమైనది. అంతే కాక, వీరందరు భారతదేశము ప్రాచీనకాలమునుండి ఏకదేశమనే ఎరుగుదురు. నేడు దానిని విభజింపవలెనను నినాదము వారికి ఆశ్చర్యముగా నుండకమానదు. ఆసియాలో జాతీయత పునర్వికసించుటకు కాంగ్రెసు చాలావరకు కారణమని వారందరు అంగీకరించెదరు.

పండిత జవహరలాలు నెహ్రూ చెప్పినట్లు, వివిధ ఆసియాదేశములు భారత ఆహ్వానమును అంగీకరించుటకు కారణము వారందరికీ ఒకేవిధమైన భావములుండుట తప్ప వేరుకాదు. పరాధీనతవల్ల ఈ దేశములకున్న ప్రాతసంబంధములు తెగిపోయినవి. పరాధీనత అంతరించుట ప్రారంభమవుటతో బాటు పూర్వపరిచయములుమరల మొలకలెత్త ప్రారంభించినవి. వ్రీడిపోయిన ప్రాతస్నేహితులు తిరిగికలిసికొనినట్లున్నది. దాదాపు ఏకసమయమునే ఈ దేశములన్నీ పరాధీనతనుండి విముక్తి చెందుచున్నవి దాని వల్లనూ, భూగోళరీత్యా వారందరి స్థానములనుబట్టి పరస్పరమైన అనేక సమస్యలున్నవి. వాటినన్నిటి చర్చించి తెలిసికొనుటకు ఈ సభ ఏర్పాటు అయినది. అంతరంగిక రాజకీయ సమస్యలతో ప్రసక్తియుండదు. పండిత నెహ్రూ చెప్పినట్లు వీటి ప్రసక్తి అనవసరమైనప్పటికీ అవి ఎడతెగని సమస్యలకు వాదములకు దారితీసి అసలు ప్రధాన కార్యమును భంగపరచకలవు.

ఈ మహాసభ ఆసియావాసుల ఆధిపత్య స్థాపనకు ప్రేరేపణయని శ్వేతజాతులు దురభిప్రాయపడకుండ సభ ఉద్దేశమును పండిత నెహ్రూ విస్పష్టము చేసెను. ఎవరి మీద ఎట్టిపన్నాగము పన్నదలచలేదనుటయే గాక, సంకుచితమైన జాతీయతకూడ ప్రోత్సహింపబడదనెను. ప్రపంచ వ్యవహారములలో ఆసియా నూతన స్థానము అలంకరించవలసియున్నది. దానికి సిద్ధపడుట తప్ప మరొక సంకల్పము లేదు. ఒక వర్గముగా ఏర్పడే ఉద్దేశముకూడ లేదు. ఏక ప్రపంచమను సిద్ధాంతమునకు వాస్తవికత కల్పించు ప్రయత్నములకు ఉపకరించుననే ఈ సభ తలపెట్టబడినది.

పూర్వము ఆసియా అన్నివిద్యలకు, విజ్ఞానములకు నిలయముగనున్నది. కాని ఆధునిక కాలమున పాశ్చాత్య దేశములు నాయకత్వము వహించినవి. అయితే ఆసియా తన పూర్వ ఆధిక్యతను తిరిగి స్మృతికి తెచ్చుకొనుచున్నది. నూతన ఉత్తేజమును పొందినది. ప్రపంచవ్యవహారములందు ఉచిత స్థానమును పొందనున్నది. అంతే కాక పండిత నెహ్రూ చెప్పినట్లు ఆసియా దృక్పథము సహజముగా శాంతియుతమైనది. పశ్చిమఖండ నాయకత్వము యుద్ధములకు దారితీసినది. ద్వితీయ ప్రపంచసంగ్రామము ముగిసిన మరుక్షణమునుండి మరొక యుద్ధప్రసక్తి రాదొడగినది. దీనికి తోడుగ ఆటంశక్తి ప్రమాదము ఉత్పన్నమైనది. కాబట్టి ప్రపంచశాంతిని కాపాడుటలో ఆసియా ప్రధాన పాత్రవహించవలసియుండుటే గాక దానికి మరొకరు తగరు. బుద్ధుని తరువాత, మరల నేడు, అహింసామార్గమును చూపిన గాంధిజీని ఆసియాఖండమే ప్రపంచమునకు ప్రసాదించినది. ఆతని నాయకత్వమున ఆసియా ప్రపంచ శాంతి సుస్థిరమవుటకు తోడ్పడుగాక.

వీట్‌నామ్ అధ్యక్షుని మరణ వదంతులు

యుద్ధార్థం ఏమీ తెలియదని ఫ్రెంచివర్గాల ప్రకటన

సైగాన్, మార్చి 24: వీట్‌నామ్‌అధ్యక్షుడు డాక్టర్ హో మిన్హ్,మరణించెనని ఇటచ ప్రబలంగా ఉన్న వదంతులగురించి తమకు ఎలాంటి వర్తమానమూ లేదని ఇటలి ఫ్రెంచివర్గాలవారు తెలుపుతూ ఉన్నారు. మూడుమాసాలుగా డాక్టర్ హో ఉనికి తెలియదనీ, వారు జీవించి ఉన్నారో, ఉంటే ఎక్కడ ఉన్నారో ఎవ్వరికీ తెలియదనికూడా వీరు అంటున్నారు.

ఇండోచైనానుండి పారిస్‌కు వచ్చిన వర్తమానంబట్టి వీట్‌నాం రేడియో డాక్టర్ హో సందేశాన్ని నిన్నరాత్రి ప్రసారం చేసినట్లు తెలుస్తున్నది. కాని డాక్టర్ హో ఎక్కడ ఉన్నదీ ఎవ్వరికీ తెలియదని ఈవార్త ప్రకటించింది. వీట్‌నాం రేడియో ప్రసారం చేసిన సందేశంలో కొత్త విషయాలు ఏమీలేవనీ వినకరికార్డుచేసిన సందేశాన్ని ఈ రేడియో ప్రసారంచేసి ఉండవచ్చునని పారిస్‌కు ఇండో-చైనా నుండి వచ్చిన తంతివార్తా సూచిస్తున్నది

ఆసియా ఖండ ఐక్యతావశ్యకత

ఢిల్లీమహాసభలో మరికొన్ని దేశాలప్రతినిధులప్రసంగాలు

స్వతంత్రభారతదేశంసమస్తప్రజలశ్రేయస్సుకూకృషిచేస్తుందనిరాధాకృష్ణన్

న్యూఢిల్లీ, మార్చి 24: పురాణఖిల్లాలో ఇప్పటికి రెండురోజులనుంచీ జరుగుతున్న ఆసియారాజ్యమహాసభ బహిరంగ సమావేశం ఈరోజుతో సమాప్తమైంది. వివిధ దేశాల ప్రతినిధులు ప్రత్యేకవర్గాలుగా విడిపోయి 'రౌండ్ టేబుల్' సమావేశాలు జరుపుతారు. ఈ వర్గాలు ఇవి: 1. జాతీయోద్యమవర్గం 2. వలస, జాతివిభేదాల వర్గం 3. ఆర్థిక, సామాజిక సేవావర్గం 4. శాస్త్రజ్ఞానికసమస్యలవర్గం 5. మహిళాసమస్యలవర్గం.

ఆరోగ్యం సరిగా లేనందున శ్రీమతి సరోజినీదేవి ఈరోజు ఒకగంటసేపుమాత్రమే మహాసభకు అధ్యక్షత వహించింది. సర్ ఎస్. రాధాకృష్ణన్‌గారు కొంచంసేపు అధ్యక్షత వహించారు. తర్వాత పండిట్ నెహ్రూ అధ్యక్షత వహించి సమావేశ కార్యక్రమాన్ని సాగించాడు.

ఉజ్‌బెకిస్థాన్ ప్రతినిధులు తమ జాతీయసంప్రదాయాలను అనుసరించి పండిట్ నెహ్రూకు అందమైన నీల్కుగౌనును, ఒకబోషీని, నడుముకు కట్టుకునే పట్టుపటకాను బహూకరించారు. బహూకరించడమేగాక సభావేదికపైనే నెహ్రూకు వాటిని కట్టబెట్టారు.

పాలస్తీనావిషయంలో యూదుప్రతినిధి ప్రొఫెసర్ బెర్గుమన్‌కు, అరబ్ ప్రతినిధులకు మధ్య స్వల్పఘర్షణ ఏర్పడింది. వివాదగ్రస్తమైన పాలస్తీనా సమస్యను గురించి ఉభయవర్గాలవారు తమ తమ దృక్పథాలను ప్రదర్శించ సాగగానే, అధ్యక్షస్థానంలోవున్న నెహ్రూ వివాదగ్రస్త సమస్యలను సభలో తేవద్దని విజ్ఞప్తి చేసిన మీదట యూదుఅరబ్ ప్రతినిధులు పరస్పరం కరస్పర్శచేసుకొని సఖ్యతను చూపారు. వారిని నెహ్రూ అభినందించాడు.

ఈజిప్ట్ ప్రతినిధుల ప్రహిశోద్యమ ప్రతినిధిగావచ్చిన కరీమాసయ్యద్ కన్య భారతదేశం ఈ మహాసభను ఏర్పాటు చేసినందుకు శ్లాఘిస్తూ ఇలా ఉపన్యసించింది: "ఈ సమావేశం ప్రాచ్యసహకార స్థాపనకు దోహదం చేస్తుందని ఆశిస్తున్నాను. జాతీయ ఆశయాలలోనూ జాతీయ ఆవేదనలోనూ ఈజిప్ట్ భారతదేశాలకు బలీయమైన బాంధవ్యం వున్నది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాల స్థాపన విషయంలో అభ్యున్నతిని సాధించడంలో ఈ రెండుదేశాలు ఒకదాని పరపన ఒకటినిలచి పనిచేస్తున్నవి. ఈ రెండు దేశాలు పాశ్చాత్యరాజ్యాలమన్నననను, గౌరవాన్ని పొందదగినట్టివి. యుద్ధసమయంలో తమ భూభాగ సర్వస్వాన్ని ఈ దేశాలు మిత్రరాజ్య అధీనానికి ఇచ్చివేసినవి. మధ్యప్రాచ్య యుద్ధ నిర్వహణంలో ఈజిప్ట్ ఉత్తమ సైనికాశ్రయంగా ఉపయోగపడింది. చిన్న పెద్ద రాజ్యాలన్నీ స్వతంత్రంగా వుండే హక్కు ఏర్పడుతుందనే ఆశతో ఈజిప్ట్ యుద్ధంలో ఈ విధంగా మిత్రరాజ్యాలకు సహాయపడింది. ఈజిప్ట్, భారతదేశాలే లేకపోతే, బ్రిటిష్‌వారికి విజయమే లభ్యమై వుండేదికాదు.

ప్రాచ్యఖండం ఇచ్చిన సహాయ సహకారాలకు బ్రిటిషు రాజకీయవేత్తలు అభినందనలను, కృతజ్ఞతను తెలిపారు. ఈనాడు వారి ప్రసంగధోరణి మారిపోయింది. ఈజిప్ట్‌లో తదితరదేశాలలో అంతర్యుద్ధానికి, అనైక్యతకు బీజాలు వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆసియాఖండ ప్రజలు ఐక్యత ఎంత ప్రధానమైనదో గుణపాఠాలు నేర్చుకోవలసిన సమయం ఆసన్నమైంది. సామ్రాజ్యవాద ప్రతిఘటనలో మిగతా ఆసియాఖండ ప్రజల సరసన స్నేహ సహకార భావాలతో పనిచేయడానికి ఈ జిప్ట్ ప్రజలు సముఖులై వున్నారు."

సైనా శాసనసభాధ్యక్షుడు డా॥ టాయ్ ఛీవాంగ్ పండిట్ నెహ్రూకు పంపిన ప్రత్యేకసందేశాన్ని సమావేశంలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ చదివింది:

సందేశపాఠం: "ఆసియా ఖండరాజ్యాలు జాగరూకతతో మెలగి, ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ స్వయంశక్తిపై ఆధారపడి పునరభ్యున్నతిని సాధించడం అవసరం...ప్రజాక్షేమమే పవిత్రలక్ష్యంతో పనిచేయాలి. ఆసియాఖండ రాజ్యాలు తమపై పడుతున్న మహత్తరమైన నూతన బాధ్యతలకు సిద్ధపడివుండాలి. మానవకోటికి ఇది సందిగ్ధసమయం. ఆత్మవినాశానికే దారితీస్తుందో, పునరభ్యున్నతికే దోహదం చేస్తుందో చూడవలసిన తరుణం ఆసియాఖండ ప్రజలు ఈ విషమ సందిగ్ధస్థితిని గమనించి ప్రవర్తించాలి. ఆసియాఖండంలో ఉద్భవించిన మహామహుల ప్రబోధాలను విస్మరించినందువల్లనే ఈ ప్రపంచానికి నేడీ విషమావస్థ దాపురించింది. ఈ ఉపద్రవాన్ని అరికట్టడానికి ఆసియాఖండ రాజ్యాలు పరస్పర భావాలతో సహకార విధానాన్ని అవలంబించడమేగాక, సర్వప్రపంచంలో సామరస్య స్థాపనకు దోహదం చేయడం అవసరం.

ఆసియారాజ్యమహాసభ ఫలప్రదమై, పరస్పరప్రేమ విశ్వాసాలను, సహకార గౌరవ ప్రతిపత్తులను సాధిస్తుందనీ, మానవకోటినీ, ప్రపంచాన్నీ కాపాడి మన ప్రాచీన ఋషిపుంగవుల పవిత్రలక్ష్యాలను నెరవేరుస్తుందనీ ఆశిస్తున్నాను."

జార్జియా సోవియెట్ రిపబ్లిక్ ప్రతినిధి సమావేశానికి జార్జియాప్రజల శుభాశీస్సులను తెలియజేశాడు.

ఆసియాఖండ ప్రజలు తమ జాతీయ జీవిత పునరుద్ధరణకై చేస్తున్న కృషిలో, ప్రజాస్వామిక సమస్యల పరిష్కారానికై చేస్తున్న ప్రయత్నాలలో ఒకరినొకరు పరస్పరం అవగాహన చేసుకోడానికి, స్నేహపరిచయాభివృద్ధికి ఈ సమావేశం సహాయపడుతుందని జార్జియా ఆశిస్తునట్లు ఈ ప్రతినిధి తెలియజేశాడు.

ఇండోనీషియా రాయబార నాయకుడు డా॥ అబూ బనీసా ఈవిధంగా ఉపన్యసించాడు: "విదేశీయ సలహా దాన్లెవరూ వెంటరాకుండా ఇండోనీషియా ప్రతినిధులు పాల్గొంటున్న ఆసియా మహాసభ ఇదేమొదటిది. మేము ఈ సభలో పాల్గొనడం మాజాతీయోద్యమానికి ప్రముఖ చిహ్నం.

మాది ఇటీవలనే ఏర్పడిన స్వతంత్ర రాజ్యం. ఇండోనీషియా ప్రజలకు ఇదివరలో వలె కేటాయింపుగా వుండడానికి వీల్లేదని ఈ సమావేశంవల్ల మా కుబోధపడుతున్నవి. ప్రపంచశాంతికి దోహదం చేయడానికి ఇండోనీషియా ప్రజలు సర్వదా సుముఖంగానే వున్నారు. ఐతే, ఈ కార్యభారాన్ని నిర్వహించవలెనంటే ఇండోనీషియా స్వతంత్రస్థాయిలో పనిచేయడం అవసరం. మా దేశానికి అనేక శతాబ్దాలగా విదేశీయులు రావడం పరిపాటైపోయింది. ఐతే వీరిలో కొందరు భారతీయులవలె సద్దుద్దేశాలతో వచ్చారు. మరికొందరు డచ్చివారివలె, జపానువారివలె మాయోపాయం పన్నడానికివచ్చారు. జపానువారు, డచ్చివారు మాదేశ సిరిసంపదలను కొల్లగొట్టుకొని పోయినారు. మాదేశ ప్రజానీకం, మా విజ్ఞానం శాంతియుతమైనట్టివి. ఇండోనీషియాను స్వతంత్ర రాజ్యంగా గుర్తించినట్లయితే, చివరకు డచ్చివారితోనైతం మేము శాంతినే అభిలషిస్తాము. ఈ మహాసభ చేసే నిర్ణయాలు మాదేశ ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యసాధనకు సర్వతోముఖమైన దోహదం ఇవ్వగలవని ఆశిస్తున్నాను."

శ్రీమతి సరోజినీదేవి కోరికపై ఇండోనీషియా ప్రతినిధి ఆ దేశప్రధాని డా॥ పరిర్ ఈ సమావేశానికి పంపిన ప్రత్యేక సందేశాన్ని సభలో చదివి వినిపించాడు. సందేశపాఠం.

"ఈ సమావేశలక్ష్యాలను ఇండోనీషియా రిపబ్లిక్, ఇండోనీషియా ప్రజలు హృదయపూర్వకంగా బలపరుస్తున్నారు. ఆసియాఖండంలోని వివిధదేశాల ప్రభుత్వాలను, ఆయాదేశాల ప్రజలను ఏకపంథాన నడపడానికి ఈ మహాసభ దోహదం చేస్తుందని ఆశిస్తున్నాము. మంచి అదునుచూసి వీరీ సమావేశాన్ని జరుపుతున్నారు, ఇవన్నీ యుద్ధంలో విపరీతంగా దెబ్బతిన్న దేశాలు. నేడు మహత్తరమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్టివి. పునర్నిర్మాణ కార్యక్రమం అత్యవసరంగా సాగవలసి వున్నది. ఈసమస్యలన్నిటిపై మహాసభలో చేసే నిర్ణయాలు అత్యంతమూ ఉపయోగపడగలవని ఆశిస్తున్నాము."

ఇరాన్, రాయబారనాయకుడు ఘుల్లాం హుస్సేన్ సదిఘీ ఈ కింది సందేశం ప్రకటించాడు:

"ఆసియాఖండ మంతటికీ గుండెకాయ అనదగిన ఢిల్లీనగరం తనపాత్రను అద్భుతంగా నిర్వహిస్తున్నది.

ఈ ప్రాచీనరాజ్యసౌధంలో భాగాలు, అవయవాలు అయిన మనం మన బాధ్యతను మనం సక్రమంగా నిర్వహించాలి. ఆసియాఖండం మనకందరికీ ఏకైకనివాసం...ఈ ఖండంలోవున్న దేశాలన్నీ స్నేహసహకారాలతో ఏకపంక్తిన మెలగడం ఎంతైనా అవసరం...ప్రధానంగా బరువు అంతాలను చర్చించవలెననే ఉద్దేశంతో ఆసియాఖండ ప్రజాప్రతినిధులు ఇక్కడ సమావేశమైనారు. తమ సాంఘిక, వ్యవస్థలో, ఆర్థిక, మహిళా ఉద్యమాలలో స్వతంత్ర ప్రతిపత్తిని పొందితేనేగాని, ఈ విషయంలో మనం జయప్రదం కాలేము. ఆసియాఖండ ప్రజలు తమ గాఢ నిద్రావస్థనుంచి మేల్కొనవలసిన సమయం ఆసన్నమైంది. జాతిమతవర్గ [illegible] పాటించకుండా [illegible] భావంతో సహకరించాలి. నేను ఆయనను అగౌరవపరచానని ఎవరు భావించినప్పటికీ అది నా మనస్సుకు కష్టం కలిగించేవిషయమే. ఈఢిల్లీలో పాలస్తీనా విషయంగాని లేదా ఈ సమావేశంలో పాల్గొంటున్న నానా దేశములయొక్క ఆంతరంగిక రాజకీయాలకు సంబంధించిన ఇటువంటి ఏవిషయాన్ని సరించిగాని వాగ్వాదంరాకుండా చెయ్యాలని మాత్రమే నా ఉద్దేశ్యం.

ఇటువంటి సమస్యలమీద మనం చర్చ ప్రారంభించినట్లయితే, ఏ ప్రధానకార్యం కోసమైతే మనం అందరమూ ఇక్కడ సమావేశమయినామో ఆపని నెరవేరదు సరిగదా, అంతూపొంతూలేని అనవసరమైన వాగ్వాదాలలో దిగబడిపోవలసి వస్తుంది.

పాలస్తీనాసమస్య చాలా ప్రధానమైన సమస్యే. పటంలో పాలస్తీనా చూడడానికి చాలా చిన్నదిగానే కనిపిస్తుంది; కాని ఇది నేడు ప్రపంచాని కంతకూ అత్యంత ప్రధానమైన మహాసమస్యగా పరిణమించిందన్నమాట నిస్సంశయం. యూరఫ్‌లోనూ ఇతరత్రానూ యూదులను భవిస్తున్న కష్టనిష్ఠురాలు చూచి భారతదేశం గడచిన అనేక ఏళ్లుగా వారియెడల తన సమవేదనను సానుభూతిని వ్యక్తం చేస్తూ వచ్చిందన్న విషయం అందరికీ తెలిసిందే. యూదులే కష్టాలు దాటి గట్టెక్కి రోజు ఏనాడు వస్తుందా అని భారతదేశం కళకళ పడిపోతోంది; అవకాశం వచ్చినప్పుడు అల్లా భారతదేశం ఈ భావాన్నే వ్యక్తపరుస్తూ వచ్చింది కాని విభాదలోకి దిగాలనే ఉద్దేశ్యంతోగాక, కేవలం నిష్పాక్షికంగా, నే నొక్కమాట చెప్పగోరుకున్నాను. పాలస్తీనా సహజ సిద్ధంగా అరబ్బుల దేశమేనని, అరబ్బుల అనుమతిలేకుండా పాలస్తీనా విషయంలో ఎటువంటి నిర్ణయమూ చేయడానికి వీలు లేదనీ భారతప్రజలు అనేక కారణాల వల్ల, చాలాకాలంనుంచీ అభిప్రాయపడుతున్నారు.

మాడో పక్షాన్ని పాలస్తీనా నుంచి వెళ్లగొట్టినా, లేక వారు తమంతట తాము వైదొలగిపోయినా ఈ సమస్యను ఉభయ పక్షాలు కలిసి తమలో తాము సులభంగా పరిష్కరించుకోగలవని మేము ఇప్పటికీ ఆశిస్తున్నాము. బైటివారితో ప్రమేయం లేకుండా ఇతరుల మీద ఆధారపడకుండా ఉభయులూ కలిసి తమంతటతాము ఈ సమస్యను పరస్పర సహకార భావంతో పరిష్కరించుకోవలెనని నా అరబ్బు మిత్రులకూ హెబ్రూ స్నేహితులకూ నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను."

అనంతరం సభ ముగిసింది. రాజప్రతినిధి లార్డు లూయీ మౌంట్ బాటెన్ అఖిల ఆసియా మహాసభ ప్రతినిధులకు శుక్రవారం నాడు స్వాగత సన్మానం చేస్తాడు.

కళాప్రదర్శన ప్రారంభోత్సవం

న్యూ ఢిల్లీ, మార్చి 24: విద్యా, కళా శాఖాసభ్యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గారు ఇవాళ అపరాహ్ణం అఖిల ఆసియా మహాసభ ప్రతినిధుల సముఖంలో అఖిల ఆసియా కళా ప్రదర్శన ప్రారంభోత్సవం జరిపారు.

బెంగాలు విభజన పనికిరాదు

అన్ని పార్టీల ప్రభుత్వము ఏర్పడవలెను

శరత్ చంద్రబోసు వాదము

కలకత్తా, మార్చి 24: కిందటిరాత్రి శరత్ చంద్రబోసు అధ్యక్షతను కలకత్తా నగరములో కలకత్తాపౌరుల సమావేశము జరిగింది. "బెంగాలు రాష్ట్రములో ఒక వర్గమువారి ప్రభుత్వము కాకుండా అన్ని పార్టీలవారి ప్రభుత్వమున్నూ ఏర్పడవలెననీ అట్లా అన్నిపార్టీలవారి ప్రభుత్వమున్నూ ఏర్పడడముతో ఒకవర్గమువారు మరొకవర్గమువారిని అణచివేయడము అంతరించి పోతుందనిన్నీ అన్నిపార్టీల వారితోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలనుకలగజేసేటందుకు శరత్ చంద్రబోసు, అఖిలచంద్ర దత్తులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయవలెననీ నిర్ణయించినారు.

బెంగాలు విభజనను తీవ్రముగా నిరసించినారు. విభజనను అంగీకరించేట్లయితే పాకిస్తాన్‌ను అంగీకరించినట్లే అవుతుందనీ బెంగాలు రాష్ట్రము భారతదేశ యూనియనులో ఒక యూనిట్‌గా ఉండవలెననీ సభ్యులు ఉపన్యసించినారు. ఈ సందర్భములో ఒక తీర్మానము చేసినారు. బెంగాలును విభజించేట్లయితే రెండు వర్గాలవారికిన్నీ శాశ్వతమయిన విరోధము ఏర్పడుతుందనిన్నీ యిప్పుడు వర్గవైషమ్యాలు తాత్కాలికములు కాబట్టి విభజనము పనికిరదనీ ఆ తీర్మానములో తెలియజేసినారు

పంజాబు పరిస్థితులు

కొట్లాటలు పూర్తిగా ఆగిపోలేదు

లాహోరు, మార్చి 24: నిన్నటిదినము గుర్దాస్‌పూర్ జిల్లా హోషియార్‌పూర్‌లో వర్గకలహాలు చెలరేగినవి. ఎనిమిదిమంది చనిపోయినారు. ముగురు ఒకడజనుమందికి గాయాలు అయినవి. సబ్‌డివిజనల్ మేజస్ట్రీటున్నూ కొంతమంది పోలీసు బలగమున్నూ అక్కడికి వెంటనే వెళ్లిపోయి పోట్లాటలను అణచివేసినారు.

షాపూరుజిల్లా రిపూరు జుంజియాల్ గ్రామాలలో విషమపరిస్థితులు ఏర్పడుతున్నవని తెలిసి మిలటరియున్నూ పోలీసు బలమున్నూ అక్కడకు పోయిండ.

హజరాజిల్లాలో బకాట్‌నుంచి వచ్చిన వారు ఆరు దుకాణాలను లూటీచేసినట్లు తెలుస్తూఉంది. కోహుల, మురి పర్వత ప్రాంతాల గ్రామాలలో మార్చి 20, 21 తేదీలలో మిలటరీని ఉంచినారు.

జలందరుజిల్లాలో గ్రామాలలో చాలా ఆయుధాలను లాగుకొన్నారు. కర్తార్‌పూరు గ్రామములో మార్చి 22 వ తేదీ సాయంత్రము పోట్లాట జరిగింది. ఉభయ వర్గాలలోనూ నల్గురు నల్గురు గాయపడ్డారు. ఇతర జిల్లాలలో పోట్లాటలు జరుగుతూ ఉన్నట్లు వర్తమానాలు రాలేదు.

శిరోమణి అకాలీదళ అధ్యక్షుడు గ్యాని కర్తార్ సింగున్నూ పంజాబు శాసనసభా సభ్యుడు సర్దార్ జగజిత్ సింగున్నూ ఈ రోజు సాయంత్రము పంజాబు గవర్నరును చూచినారు. బకగంటన్నరసేపు మాట్లాడినారు. రాష్ట్రములో రాజకీయాలను గురించిన్నీ వర్గ వైషమ్యాలను గురించిన్నీ చర్చించినట్లు తెలుస్తూఉంది.

ఢిల్లీలో బందోబస్తు కార్యక్రమము

న్యూఢిల్లీ, మార్చి 24: జిల్లామేజస్ట్రీటున్నూ పోలీసుసూపరింటెండెంట్‌న్నూ ఒక ఇల్లు సోదాచూసి ఒకమోపెడు ఈటెలను లాకీలను పట్టుకొన్నారు. ఢిల్లీ నగరములో బంకాచాలాఇండ్లు సోదాచూస్తూ ఉన్నారు.

ఢిల్లీమున్సిపల్ సరిహద్దులలో కర్ఫ్యూ ఉత్తరువులను ఒకవారమురోజుల వరకున్నూ అనగా 1947 మార్చి 31 వ తేదీ వరకున్నూ అమలుపరచినారు. ఈకర్ఫ్యూ ఉత్తరువుల ప్రకారము సాయంత్రము ఆరుగంటలు లగాయతూ ఉదయము 7 గంటలవరకున్నూ ఎవరున్నూ బయిటతిరగడానికి వీలులేదు. ఈ ఉత్తరువులు లోతియన్‌రోడ్డు, ఎల్జిన్‌రోడ్డు,క్వీన్సురోడ్డులో కొంతభాగానికిన్నీ అనగా ఢిల్లీ రైలుస్టేషన్ వరకున్నూ అన్వయించవు.

ఈ కర్ఫ్యూఉత్తరువులతో జిల్లామేజస్ట్రీటు ఢిల్లీ నగరములో అయిదుగురుకానీ అయిదుగురుకన్నా ఎక్కువమంది కానీ యెక్కడనూ గుమికూడరాదని 144 వ సెక్షన్‌ను అమలు పరిచినాడు. ఈ ఉత్తరువులు పద్నాలుగురోజులవరకున్నూ అమలులో ఉంటవి.

గాంధిజీ ఉపన్యాసం

పాట్నా, మార్చి 21: "హిందువులు ముస్లింలు భారతజాతికి నేత్రద్వయం; ఒక వర్గానికి నష్టం కలిగితే, అది రెండోవర్గానికి కూడా హానికరమే." అని గాంధీజీ బర్హామా అనే పల్లెవద్ద ప్రార్థనానంతరం ఉపన్యసిస్తూ అన్నాడు. బీహారురాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షులైన ప్రొ॥ అబ్దుల్ బారీ, ఆర్థికశాఖామంత్రి అనుగ్రహ నారాయణసింహా బర్హామాకు గాంధీజీవెంట వెళ్లారు. ఇటీవలి అల్లరులలో ఈ పల్లెలోని హిందువులకు అపారమైన ప్రాణనష్టము ఆస్తినష్టము సంభవించింది. గాంధీ మహాత్ముడు ఇవాళ మధ్యాహ్నం తన మౌనవ్రతాన్ని భగ్నంచేసి బర్హామాకు తనను వెంటబెట్టుకొని వెళ్లిన ముస్లింలతో బొడ్డనేపు సంభాషించాడు.

ప్రార్థనానంతరోపన్యాసంలో హిందువులకు బర్హామాలో సంభవించిన నష్టాన్ని గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రమంతంటా ముస్లింలకు హిందువులు చేసిన అపచారాల దోషం, బర్హామాలో హిందువులనుభవించిన నష్టం వల్ల తరిగిపోదని గాంధీజీ అన్నాడు.

సమావేశానికి అనేకమంది స్త్రీలు వచ్చారు; రణగుణధ్వని ఎంతసేపటికీ మాణగనందువల్ల గాంధీమహాత్ముడు ఉపన్యాసాన్ని సంక్షేపించవలసి వచ్చింది.

ఆసియా ఇన్‌స్టిట్యూట్

నెహ్రూ సూచనకు సభ్యుల ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 24: ఆసియాఖండ రాజ్యాల వ్యవహారాలన్నిటినీ జాగ్రత్తగా ఆలోచించడానికీ, తగిన పరిష్కారమార్గాలను అన్వేషించడానికీ స్థిరమైన "ఆసియా ఇన్‌స్టిట్యూట్"ను ఒకదాన్ని స్థాపించవలసిందని నెహ్రూ సూచనచేయగా, దీన్నిగురించి వర్గ సమావేశాలలో చర్చించడానికి అందరూ సమ్మతించినట్లు తెలుస్తున్నది

యు ప్రె

కావలెను

మదరాసు ప్రెసిడెన్సీలో సబ్ యేజన్సీల యెస్టాబ్లిషుమెంటులకు మెట్రికులు, నాన్ మెట్రికులు కావలెను. వివరములకు : The Indo Finance & Transportation Corporation, Delhi.

వేలము అమ్మకము

మద్రాసు, ట్రిప్లికేను 2, 3 అలం గరి పీథియందు పాపులు,యిల్లు, స్థలము నెం. 4-17-1, 2 & 3, 5/17, 6/17-1 గల సదరు ఆవరణలో 29-3-47 తేది సాయంత్రము 5 గంటలకు- ముత్రే అండ్ కంపెనీ వారిచే వేలము వేయబడును.

ప్రకటన

మీకు కావలసిన స్వదేశీ, విదేశీ సామానులలో ఏ దియైనను మేము సప్లయి చేయగలము. ఒరిజనల్ యిన్ వాయిసుమీద మేము 1% గాని 3-1/8% గాని కొనుగోలు కమీషను మాత్రము తీసికుందుము. వివరములు గల నూతన జాబితా తెప్పించుకొనుడు. వాటిలో 2000 పైన అయిటములు కలవు. జాబితా ఖరీదు రు. 0-6-0 మాత్రమే.

Kapur Chand & Brothers,-
P. O Box 125F, Bombay

కావలెను

గుంటూరులోని గుంటూరు మెడికల్ కాలేజి అనాటమీ, ఫిజియాలజీ డిపార్టుమెంటులలో డెమాన్‌స్ట్రేటర్ల ఉద్యోగములకు 1-4-1947 వరకు దరఖాస్తులు తీసికొనబడును. మిగతా వివరములకు, 18-3-47 తేదీ పోర్టు సెంట్ జార్జి గెజెటు పార్టు II పేజీ, 226 చూడుడు.

స్పెషల్ ఆఫీసరు,
గుంటూరు మెడికల్ కాలేజీ స్కీమ్,
22-3-47. గుంటూరు.

హెచ్చరిక

ఇందుమూలమున తెలియజేయున దేమనగా, ది 17-3-47 తేదీ ఆంధ్రప్రభ 2 వ పేజీలో పెద్దిరెడ్డి సత్యనారాయణ, కవి సుబ్బారావుగార్లు నాకు మార్కండేయ నాట్యమండలివారి "రామాంజనేయ, మైరావణ"నాటకములలో ఎట్టిసంబంధము లేదనిన్నివలయునూరు వారివద్దకంట్రాక్టు పుచ్చుకోవలసినదని చేసిన అక్రమపు హెచ్చరికను బట్టి ఎవరు మోసపోరాదు. వారికి నిన్నటి దినమునసే నోటీసులు యిచ్చియున్నాను. ది 12-7-47 తేది వరకు మార్కండేయ నాట్యమండలివారు నా అనుమతి లేని దే ఎవ్వరికిన్ని నాటకములు వేయుటకు వీలు లేదు. ది 12-7-46 తేదీని నాపేర జేతా వెంకట్రావుగారు వ్రాసియిచ్చిన అగ్రిమెంటు ప్రకారం, కవి సుబ్బారావు, పెద్దిరెడ్డి సత్యనారాయణగార్లకు ఎట్టి అధికారము లేదు. ఎవరైనా పేరు యిచ్చు యీ నాట్యమండలి తల్కు నాటకములు, కంట్రాక్టు చేసిన యెడల, నాకు వచ్చు నష్టమునకు సే జరుపు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

పువ్వాడ వేంకట్రాజు వ్రాలు,
ఖమ్మము, 20-3-47.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నువ్వులనూనె

సప్లై చేయుటకు టెండరు

1947 మే, జూన్ మాసములలో 350 టన్నుల నువ్వులనూనె సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.- టెండర్లను సీలు చేసి, కవరుమీద "GS/OR/86/XIII" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పోర్టు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/- ఖర్చుతో చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణీయార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకు పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీషియల్ రశీదును చూపించి, దిగువ సంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, షరుకు సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేది 15-4-47 సాయంత్రము 3 గంటలు.

Madras 25-3-47 | Dy. GENERAL MANAGER, (Grain Shops)

ఉబ్బసము

చిత్రకోట కొండమీద. 5-4-47 పూర్తివరకు ఒకమోతాదు తీసుకుంటే పుల్పనం నయమగును జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
Manager, SRI SEWA MANDAL
P.O. CHITRAKOT. U. P.

బడ్జెట్ డిమాండ్ల చర్చకు రాష్ట్ర అసెంబ్లీ సమావేశము

ప్రధానితరపున ప్రశ్నలకు సభానాయకుడు శ్రీ సుబ్బరాయన్ సమాధానాలు

ప్రకాశంపంతులుగారికి సభ్యుల అభినందనలు

చెన్నపురి, మార్చి 25: బడ్జెట్ డిమాండ్లచర్చకై రాష్ట్రశాసనసభ్యులు స్పీకరు శివమణ్ముఖంపిళ్లగారి అధ్యక్షతన 11 గంటలకు సమావేశమైంది. ప్రకాశంపంతులుగారు అయిదు నిమిషాలు ముందుగానే సభాభవనంలో ప్రవేశించారు.

ప్రకాశంగారు సభలో ప్రవేశించటంతోనే గ్యాలరీలలోని ప్రేక్షకులు, శాసనసభ్యులతో సహితంగా "ప్రకాశానికి జై" అని జయజయ ధ్వానాలుచేశారు. ప్రకాశంగారు చరచరా ట్రెజరీ బెంచికి ఎదురు బెంచిలోనికి వెళ్లి కూర్చొన్నారు.

సుబ్బరాయన్ గారు ప్రకాశంగారిని కరస్పర్శచేశారు.

సభలోఉన్న సభ్యులు శుభ్రప్రపత్తులతో గౌరవ సూచకంగా లేచి తలలువంచారు. మరికొందరు చేతులుఎత్తి నమస్కరించారు. ముస్లింసభ్యులు "ఆదాబ్ ఆదాబ్" అని అభినందనంచేశారు.

ప్రకాశంగారు మంత్రులకు ఆశీర్వదించినట్లుగానూ, అభినందనాల స్వీకరించినట్లుగానూ కరచాలనం చేశారు.

ప్రతిపక్షనాయకుడు ఇస్మయిల్ గారు ట్రెజరీబెంచీ మంత్రులతో ముందు కరస్పర్శచేశారు. తర్వాత తమకరసలో కూర్చున్న ప్రకాశంపంతులుగారితో కరస్పర్శ చెయ్యడంతోనే హర్షధ్వానాలు చెలరేగినయ్.

కరంచుగారు స్పీకరుకు వామపక్షాన బెంచీలలో ఆఖరువరుసను కూర్చున్నారు.

ప్రకాశంగారు గోపాలరెడ్డిగారికి ఎదురువరుసలో కూర్చున్నారు.

కొత్తమంత్రుల స్థానాలు

కొత్తమంత్రులు ట్రెజరీ బెంచిలో స్పీకరుకు కుడివైపున ముందు డా॥ సుబ్బరాయన్ (సభానాయకులు), ఒ. పి. రామస్వామిరెడ్డియార్ (ప్రధాని) డా॥ రాజన్, ఎం. భక్తవత్సలం హెచ్. సీతారామరెడ్డి కె. మాధవమీనన్, కల్లూరి చంద్రమౌళి, జెజవాడ గోపాలరెడ్డిగారలు కూర్చున్నారు.

కొత్తమంత్రులలో మొదట ఉదయం 11 గంటలకు 10 నిమిషములు ఉండగా శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు తరువాత, సభానాయకుడు డా॥ సుబ్బరాయన్, సభలోకి ప్రవేశించారు. తరువాత శ్రీయుతులు మాధవమీనన్, బి. గోపాలరెడ్డి, చంద్రమౌళి, ప్రధాని శ్రీ ఓమాందూరు రెడ్డియార్, భక్తవత్సలంగారు. ఒకరితరువాత ఒకరూ వచ్చి తమ స్థానాలలో ఆసీనులైనారు.

నేడు కొత్త మంత్రివర్గం ప్రభుత్వ స్థానాల్లో ప్రవేశించినతోడనే శాసనసభకు కొత్త నాయకుడు డాక్టర్ సుబ్బరాయన్ గారికి, స్పీకరు శివమణ్ముగంపిళ్లగారికి సభాకార్యక్రమాన్ని గూర్చి వచ్చిన ఘర్షణ మంచిపట్టుగా ఉంది.

తొలిప్రశ్నకు సమాధానం చెబుతూండగా మంత్రివర్గంలో ఇందరు డాక్టర్లు ఉండగా వైద్యేతరుడైన ఈయనకి ఆరోగ్యశాఖ ఎందుకు ఇచ్చారని సలాంగారడిగినపుడు సమాధానం రాలేదు. సభ్యులు నవ్వారు. హెచ్. సీతారామరెడ్డిగారు హెచ్చు ఉప ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి వచ్చింది.

కొత్త ప్రధాని ధర్మాదాయాల మంత్రి అయినా డాక్టర్ సుబ్బరాయన్ గారు దానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానం చెబుతూఉండగా "ఈ శాఖకు మంత్రి ఎవరు? ఇది ప్రధానికి సంబంధించింది అయితే ప్రధాని ఎందుకు సమాధానం చెప్పరు" అని అన్నార్ గారు అడిగారు. డా॥ సుబ్బరాయన్ గారు అది మంత్రులకు సంబంధించిన వ్యవహారమని సర్ది చెప్పారు. స్పీకరుగారు గూడా అదేవిధంగా సర్ది చెప్పారు.

జైళ్లనుగూర్చి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నకు డాక్టరు సుబ్బరాయన్ గారు సమాధానం చెప్పగా కమ్యూనిస్టులు జైళ్లకు కన్నాలువేసి తప్పించుకు పోవడంవల్ల వారిపై కఠినవిధానం అమలునందు పెట్టలేదా అని కాళేశ్వరరావుగారు అనగా జైళ్లనుగూర్చి కాళేశ్వరావుగారికి హెచ్చు తెలిసినట్లుందని డా॥ సుబ్బరాయన్ గారు అన్నారు.

జెజవాడ గోపాలరెడ్డిగారు ఉపాధ్యాయులనుగూర్చి చెప్పిన సమాధానం వినిపించలేదు. దానికి ఉపప్రశ్నలు లేవాఅని స్పీకరు అడగ్గా నాగప్పగారు ఒక ఉపప్రశ్న వేశారు. సేలం సుబ్రహ్మణ్యంగారు అరవంలో ఉపప్రశ్న చెయ్యగా గోపాలరెడ్డిగారు కలవరపడ్డారు. స్పీకరుగారు గౌరవసభ్యుడు ఉపప్రశ్నే అంటూ ఉపన్యాసం చెయ్యవద్దన్నారు.

ఉపాధ్యాయుల జీతాలు సరిగాలేనందున వారు అసంతృప్తులై ఉన్నారని మంత్రిగారికి తెలియునా అని ప్రతిపక్ష నాయకుడు అడగ్గా అధికారేతరంగా గాని అధికార రూపంగాగా తనకు తెలియదన్నారు. మంత్రిగారు పత్రికలు చదవటం లేదు అనీ, మంత్రివర్గ మార్పులో యునిగి ఉన్నారనీ ఒకరుఅన్నారు. "జీవితభత్యం" ఎంత ఉండాలో తమకు తెలియదని గోపాలరెడ్డిగారు అనగా "జీవితభత్యం" ఎంత కావాలో తెలియనివారు మామూలు మనుష్యుల కష్టాలుఎల్లా తెలుసుకొని పరిపాలించ గలరని ప్రతిపక్ష నాయకులు అడిగారు. సభారంభం కావడంతోనే ప్రతిపక్ష నాయకులు ఈ కొత్త మంత్రివర్గం సంఖ్య పెరుగుతుందా ఎప్పుడు పెంచుతారు? ఇది స్థిరమైనదా? అని అడిగారు. స్పీకరుగారు కొత్తవారిని గూర్చి అప్పుడే అల్లా అడుగుతున్నారేమి కొంచెం ఓపిక పట్టండనీ, సభానాయకులు సమాధానం చెబితే తమకు ఆక్షేపణ లేదన్నారు.

సభానాయకులు డా॥ సుబ్బరాయన్ గారు ఇప్పుడే తాము వచ్చినామనీ, ఇప్పుడు సమాధానం చెప్పబోవడం లేదనీ చెప్పారు.

స్పీకరుకు సభానాయకునికి ఘర్షణ

పొపనాశేనం విల్లుసమ్మె సందర్భాన పోలీసుకాల్పులగూర్చి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్నపై అరడజను సప్లిమెంటరీప్రశ్నలు అడగబడినవనియు, ఎన్ని ఉపప్రశ్నలు అడగనివ్వదలచారో స్పీకరుగారే ముందు నిర్ణయించుకుంటే సభాకార్యక్రమం త్వరితంగా నడవగలదని సభానాయకులు అనగా, తమపని తనకు తెలుసుననీ, ఇటుల తన కొకరు "డిక్టేటు" చెయ్య నవసరంలేదనీ స్పీకరుగారు కోపంతో అన్నారు.

స్పీకరుగారు తమ మనోనిర్ణయం త్వరితంగా చేసుకుంటే ఇబ్బంది ఉండక పని త్వరగా అవుతుందనీ, తాము "డిక్టేట్" చెయ్యడంలేదనీ సుబ్బరాయన్ గారు అనగా "నాడ్యూటీ నాకు తెలుసు. నాకు చెప్ప నవసరంలేదు" అని స్పీకరు అనగా 'వినండి, వినండి' అని సభ్యులు కేకలు వేశారు.

మరోప్రశ్నను గూర్చి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు హెచ్చు సప్లిమెంటరీలు వెయ్యగా డా॥ సుబ్బరాయన్ గారు తాము ఈ కార్యానికి కొత్తఅనీ, కొంచెం వ్యవధి ఇస్తే పూర్తి సమాచారం ఇవ్వగలమన్నారు. స్పీకరుగారు ఆ ప్రశ్న తర్వాత అడగవచ్చునన్నారు.

డా॥ సుబ్బరాయన్ గారు ఒక ప్రశ్నకు వ్రాసిన సమాధానాన్ని చదువగా కె. భాష్యంగారు లేచి వ్రాసిన సమాధానాలు చదువ నవసరం లేదని చెప్పారు.

హెల్తు, ఫోర్టుఫోలియో, ప్రధానికి ప్రశ్న

దేశీయ వైద్యాన్ని గూర్చి బేగం అమీరుద్దీన్ గారు అడిగిన ప్రశ్నకు కె. మాధవమీనన్ గారు సమాధానం చెప్పగా, సలాంగారు మంత్రివర్గంలో అందరు డాక్టర్లు ఉండగా వైద్యుడు కానివానికి ఈ పోర్టుఫోలియో ఎందుకు ఇచ్చారని ప్రధానిని అడగ్గా సభ్యులంతా నవ్వారు.

డెటినూల్సను గూర్చి డా॥ సుబ్బరాయన్ గారు సమాధానం చెబుతూండగా పాలు, గ్రుడ్లు కొనుక్కో వచ్చునని ప్రభుత్వం ఉత్తర్వు ఇవ్వలేదా అని కె. భాష్యంగారు అడగ్గా, గౌరవ సభ్యునికి ప్రస్తుతసమయంలో వాటినిగూర్చి హెచ్చు తెలియునని డాక్టర్ సుబ్బరాయన్ గారు అన్నారు. అందువల్ల తమనుంచి విశేషాలు తెలుసుకోవాలని భాష్యం గారు అనగా సుబ్బరాయన్ గారు ప్రస్తుతానికి సరే నన్నారు.

కొత్తమంత్రి వర్గాన్ని గూర్చి ప్రశ్నల కాలాశేతరం ప్రకాశం రాజీనామాను గూర్చి ఒక ప్రకటన చేస్తారనీ, డాక్టర్ సుబ్బరాయన్ గారు సమాధాన మిస్తారనీ, తాము అభిప్రాయము చెప్పడానికి అవకాశం లేదా అని సలాంగారు అడిగారు.

45 వ నిబంధన ప్రకారం చర్చకు అవకాశము లేదని స్పీకరు చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు కొత్త మంత్రివర్గం వచ్చినపుడు ఎవరు పోయి నారో ఎవరు వస్తున్నారో చెప్పరాదా అనీ, నిబంధనరూపంగా లేకపోయినా సంప్రదాయం ఏర్పరచరాదా అనీ అడిగారు.

స్పీకరుగారు కొత్త మంత్రుల గూర్చి కావలంటే తాము వ్రాసి సభ్యులకు చెప్పగలమన్నారు.

డా॥ సుబ్బరాయన్ గారు ఈ సభలో సభ్యుడుగాదనీ, భారతప్రభుత్వచట్టంక్రింద సభ్యుడైతే కావచ్చునేమోగాని సభానాయకుడుగా ఉండరాదని సలాంగారు చెప్పారు.

డాక్టర్ సుబ్బరాయన్ గారు సభానాయకుడుగా ఉండవచ్చుననీ ఆక్టు ఒప్పుకుంటుందనీ స్పీకరు చెప్పారు.

150 ఏండ్ల బ్రిటిషు చరిత్రలో పార్లమెంటరీ చరిత్రలో పై సభాసభ్యుడు ప్రధానిగా ఎన్నడూ లేదనీ, పై సభాసభ్యుడు ప్రధానిగా ఉండరాదనీ సలాంగారు అన్నారు.

డా॥ సుబ్బరాయన్ గారు సభ్యుడు చరిత్ర తిన్నగా చదవలేదన్నాడు.

ఈ విషయమై తాము రూలింగు ఇవ్వడంలేదుగాని, అల్లాంటివిధి నిషేధాలేమీ లేవని స్పీకరు చెప్పారు.

ప్రకాశంగారు ప్రకటన చేస్తారని స్పీకరు ప్రకటించేసరికి గ్యాలరీలనుంచి ప్రేక్షకులు "ప్రకాశానికి జై" అని జయజయధ్వనులు చేశారు. స్పీకరుగారు, మళ్లీ ప్రేక్షకులు అల్లాచేస్తే గ్యాలరీలు ఖాళీ చేయిస్తామన్నారు.

పార్లమెంటరీ సెక్రటరీల సంగతి ఏమైందని సలాంఅడగ్గా పాతమంత్రులతోబాటు పాతసెక్రటరీలు పోయారనీ, 8 గురు మంత్రులతో కొత్తప్రభుత్వం ప్రారంభమైందనీ డాక్టరు సుబ్బరాయనుగారు చెప్పారు. ఇదివరకు కాంగ్రెసు పార్టీలో ఒక ముఠా సభ్యులు బడ్జెటుచర్చలో పాల్గొనరని పడిందనీ ఇకముందునుంచీ వారు పాల్గొంటారాఅనీ రజాఖాన్ గారు అడిగారు.

అనంతరం జయజయ ధ్వనులపధ్య ప్రకాశంగారు లేచి ప్రకటనచేశారు.

[ఈప్రకటన విడిగా ప్రకటింపబడినది.]

ప్రకాశంగారి ప్రకటన

(1 వ పేజి తరువాయి)

తెలుపుతాను. అవసరంలేని పోటీ ప్రారంభమయింది.

జెయిలులోకి లేఖ

"తిరుచునాపల్లి జెయిలులోనుండగనే బయటనున్న ఒకరు, లోనున్న ఒకరికి ఆంధ్రదేశంలో కుటుంబవ్యవహారం చక్కబెట్టుట" గూర్చి లేఖ వ్రాసిరి. బయటనవచ్చిన తరువాతి ఆ యేర్పాటులు కొనసాగినవి. ఎన్నికలు జరిగిన తరువాత 1937 లో కంటె అద్భుతమయిన ఫలితాలు చేకూరినవి. పార్టీనాయకత్వానికి పోటీ చేయుచున్న ముగ్గురు నాయకులలో నేనొకడినగా ఎంచిరి. నే నెప్పుడును దేశానికి ఏదోరీతి సేవచేయ యత్నించు అప్రధానుణ్ణి. పై అధికారుల ప్రోద్బలం నాజీవితంలో ఎన్నడులేదు. ఏకో ముఖ్యసూత్రం గూర్చి పై అధికారులతో తగవువస్తూనే వుంది. తక్కిన యిద్దరికి నేను పటుతరమయిన పోటీదారునని నాకు తెలియదు. కాని ప్రజలంతా నాపక్షమని, నాయందు విశ్వాసంగలదని ఒక ప్రతీతిగలదు. నాయకుని ఎన్నికకు సమయం వచ్చినపుడు నాకు ఎదురునిలిచే ప్రత్యర్థులబలం వృద్ధిచేయుటకు యత్నాలు జరిగినవి.

"1946 మార్చి 30 వ తేదీ నాయకుని ఎన్నిక జరుగవలసి యుండగా, 25 వ తేదీన మారాష్ట్రం నుండి ఒక ముఖ్యుడు మారాష్ట్రం అనగా నేనెటనుండి వచ్చేనో ఆ ఆంధ్రరాష్ట్రం నుండి—యీరాష్ట్రంలో విపరీతపరిస్థితులనుగూర్చి, ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో పరిస్థితులు ఏకో చేయకపోతే భ్రష్టమయిపోతాయని, ఢిల్లీలోనున్న అధికారులకు చెప్పబోయెను. అసమ్మతులను నాయకునిగా ఎంచుకొన్నచో రాష్ట్రంచెడునని, అక్కడనున్న నాయకులకు చెప్పెను.

దేశంలో ఆహార వస్త్ర సమస్య క్లిష్టమౌతుంది. సరియైన నాయకుణ్ణి యెన్నుకోకపోతే రాష్ట్రం నాశనమౌతుంది. అని అతడు పైవారికిచెప్పాడు. ప్రపంచములోగాని భారతదేశంలోగాని దూరంగాఉన్న వారికి ఇక్కడి పరిస్థితులు తెలియవు. వితేవారు ఏదోముంచుకుపోతుంది. మనం సరియైన నాయకుణ్ణి ఇవ్వాలి. అయుక్తమైన వాడువస్తే పరిస్థితి విషమిస్తుందని నమ్మారు. నిజంగా ఇక్కడఏమో ముంచుకపోతుందన్నారు. ఒక నాయకుడుదగ్గరకు ఈఆంధ్రరాయబారివెడితే, ఆయన మరొక నాయకుడి దగ్గరకు పంపినాడు. వెళ్లిన వాడు ఒక జాబుతో వెళ్లాడు. సరియైన శ్రద్ధతీసుకోక పోతే నిజమే ముంచుకు పోతుందని ఆ నాయకుడు అన్నాడు. వెళ్లిన వాడు ముగ్గురునాయకుల్లో ఇద్దర్ని మంత్రి వర్గములో ఉంచాలని ఆర్థించినాడు. అందులో ఇక్కడి ఒక నాయకుడికి ఆ రాయబారి జాబు వ్రాశాడు. నా రాయబారం ఫలించింది నేను కొంత సాధించాను. అన్నాడు. నేను ఏ ఇద్దరి నాయకుల కోసమైతే వచ్చానో వారిద్దరు కలసి ఏకముఖంగా పనిచేయాలనిఅతను వ్రాశాడు "మీ ఇద్దరిసంగతి చెప్పాడుగాని నాసంగతి ఈ ప్రభుత్వంలో ఏ స్థానం ఉంటుందో చెప్పాడుగాదు" అతడువ్రాసిన జాబులలో వ్రాశాడు. మూడోవాడిని ఓడించాలని ఇద్దరు నాయకులు చేరాలని వ్రాసినవాడు తనసంగతి తేలలేదని అందులో మెత్తుకున్నాడు. ఈ విధంగా బకప్లాను తయారైంది. ఈ జాబు 30 మార్చి 1946 తేదీన వ్రాసింది.

ఆ తర్వాత మూడు నాల్గు వారాల్లో ఎన్నికలు వచ్చినయి. మద్రాసులో వాస్తవంగా ఎన్నికలు బయలుదేరేసరికి, నాయకత్వానికి పోటీచేసే వారందర్నీ ఉత్తర దేశంలో రాజధాని నగరానికి పిలిపించారు. వారు మద్రాసు చేరేలోపున ఎన్నికకు సంబంధించి అక్కడ కొంత తతంగం జరిగింది. అక్కడ ఏమిజరిగిందో నేను చెప్పను. అసంతా చరిత్ర అయిపోయింది. కాంగ్రెసు కార్యక్రమం ప్లానుకు, ఆదర్శాలు కోసం రాష్ట్రకాంగ్రెసు సంఘాలు నిలబెట్టి పనిచెయ్యాలని ఈ నన్నది. ఇన్ని ఏళ్లుగా, ఇంత అనుభవం సంపాదించిన పైనాయకులతో నాకు తిన్నగా ఎప్పుడూ సడిచించికాదు. సభ్యులకు అంతకుమించి వివరాలు చెప్పను. నాతో వచ్చిన చిక్కు ఇది. కాంగ్రెసు కార్యక్రమంలో పనిచేసే ఈ మిత్రులంతా మద్రాసు తిరిగివచ్చారు. ఎన్నిక లేదీ వచ్చేసరికి వ్యవహారాలుస్థిమితపడవలసింది. అల్లా జరిగితే నాయకుని ఎన్నిక గూర్చి పేచీ ఉండేదికాదు. నాయకుణ్ణి మారిస్తే పాత ఐకమత్యం ఉండదని కొందరు అనుకున్నారు. నాతో కలిసి పనిచేస్తున్న స్నేహితులు— నేను వారిచెంత మంచిలోనూ చెడ్డలోనూ వారిఅండ ఉంటూండగా—ఆయన నాఅండను బలంగా ఉండగా అతనిని నేను విడిచిపోవలసివచ్చింది. నన్ను ఓడించి, మరోనాయకుణ్ణి చేద్దామనుకున్నారు. లోపల బలం తెలిసినవారు. ఒకరు వచ్చి పోటీ వద్దు. ఓడిపోతారు అని హెచ్చరించారు. నేను ఏ ఎన్నికకు నిలచినా, ఎల్లాఅయినా గెలుద్దామనే ఆశతోగాదు. నాలో ఏదో ఒక మొండిధైర్యం ఉంది.

నేను నా అండనుండేవారు నన్నువదలరు అనే తరహాలో మనిషిని. ఈవిధంగానే 1937 లోనూ ఇప్పుడూ అదేవిధంగా ఉన్నాను. మద్రాసుగాక; ఆంధ్రరాష్ట్రంలోనే నాకు మళ్లీ నాయకుడితో పోటీ వచ్చింది. అందువల్ల ఇక్కట్టు ఎక్కువైంది. నేను పరిగాఉన్నానని అనుకొని పోటీచేశాను. నా దీర్ఘానుభవాన్ని బట్టి నాల్గురాష్ట్రాల వారు చెప్పడు మాటలూ తంపులు పెట్టేవారిమాటలు వినకపోతే ఈ ఇబ్బందులు వచ్చేవికావు. ఆంధ్రులు, తమిళులు, కర్నాటకులు దేశమంతా ఒక్కవిధంగా సుశిక్షితంగా నడవటానికి అలవాటుపడ్డారు.

నేను ఈ దేశాన్నేగారు ప్రపంచాన్ని చుట్టివచ్చాను. ఆదేశాల పరిపాలన చూశాను. మనదేశంలోని అన్ని మతాల వారు కులాలవారు చేరాలనీ అప్పుడే బలమైన ఈ గ్రేటు బ్రిటను లొంగుకుందని నా అభిప్రాయం. నాకు పెద్ద పెద్ద నాయకులతో భేదాభిప్రాయాలున్నా అందుకే పనిచేస్తూవచ్చా.

నాకు వ్యతిరేకంగా మొదట మిత్రులుగా ఉన్నవారు ఎదురు తిరిగారు. భాషా విభేదాలవల్ల విద్వేషంవల్ల ఈపోటీరాలేదు. ఎన్నిక జరిగింది పోటీజరిగింది. నేనువాయకుడిగా ఎన్నిక అయ్యాను ఇప్పుడు రామస్వామిరెడ్డియారుగార్ని మంత్రివర్గాన్ని నియమించమన్నట్లే నన్నూ అప్పటి గవర్నరు మంత్రివర్గాన్ని నిర్మించమన్నాడు. ఏ ఇతరరాష్ట్రంలో, కనిపించని చిక్కు ఒకటినాకు అప్పుడు కనిపించింది. 1942 ఆగస్టు తీర్మానం ఆమోదించబడింది. ఆ సమయంలో ఈరాష్ట్రంలో ఒక విభేదము ఏర్పడింది. నల్గురైదుగురు కాంగ్రెసు తీర్మానాన్ని ఎదిరిస్తూ, "ఈ తీర్మానాన్ని ప్రతిపాదించకు ఇందువల్ల ఇబ్బందివస్తుంది" అని భారతదేశ నాయకునికి వ్రాశారు. ఈ గౌరవ సభ్యుణ్ణి పైవారువచ్చి నచ్చచెప్పి తమకు వివరించవలెనన్నారు. అప్పటినుంచీ, ఈ నల్గురైదుగురు దేశంలో ప్రధాన యుద్ధసమయంలో క్విట్ ఇండియా నినాదం బయలుదేరిన వేళ, అందరూ జెయిళ్లకు వెళ్లిన వేళ జెయిలుకు వెళ్లకుండా దూరంగాఉంటూ, వినాశకరమైన విధానం అవలంబించవద్దుఅని ధర్మపన్నాలు చెప్పారు.

కాంగ్రెసునుంచి పనిచేసిన ఒకకుల మనండి, గ్రూపనండి ఒకవర్గం కాంగ్రెసు నుంచి తప్పుకుంది. తీర్మానాన్ని ఎదిరిస్తూ ఒక ప్రతిఘటన ఉత్తరం వ్రాశారు. ఏ రాష్ట్రంవారూ ఈపని చెయ్యలేకపోయారు. అల్లా చేసినందుకు కొందరిపై శిక్షణచర్య తీసుకున్నారు. మద్రాసులోని ఒక భాషా రాష్ట్రానికి ఇతరులతో అప్పుడు పోటీవచ్చింది. ఆ నాడే ఈ రాష్ట్రంలో "గ్రూపు పద్ధతి" వచ్చింది.

ప్రజలకు విద్యగరపే ప్రశంసనీయ కార్యానికి ఈ గ్రూపు పద్ధతి రాలేదు. గ్రూపులు గుర్తించబడటం చాలా విచారకరం.

స్పీకరు : మీ కెంత వ్యవధి కావాలో చెప్పండి. 1½ కు సభ ముగించాలి.

ప్రధాని : నేను వ్రాసుకు వచ్చాను గాని, వ్రాసుకు వచ్చింది చదవడానికి వీలు లేనందున ఇల్లా మాట్లాడవలసి వచ్చింది.

ఒకరు : మళ్లీ మీరే ప్రధాని అవుతారు.

డా॥ సుబ్బరాయన్ : నాకు 15 నిముషాలు చాలు.

హమీద్ ఖాన్ : ఎంతకాలంకావాలో ప్రధానికి అంతకాలం ఇవ్వండి (వినండి. వినండి.)

స్పీకరు : ఇవాళ ఆర్థికబిల్లు ప్రవేశపెట్టాలి.

ముత్తయ్యచెట్టియారు : ఆయన ఉపన్యాసాన్ని మీరు చెయ్యనివ్వరాదనే అపయశస్సు మీకు రాగూడదు. మీ సంకల్పం అదికాదు. అని నే ననుకుంటాను. ప్రధాని చెప్పగలిగిందంతా చెప్పనివ్వాలి.

ప్రభుత్వ సభ్యుడూ చెప్పాలి.

ఇస్మయిల్ : రేపు 12 నుంచీ మీరు వారిని మళ్లీ మాట్లాడనిస్తారా?

స్పీకరు : అదే నా అభిప్రాయం.

ప్రకాశంనాపై రెండువిధాలైన భావాలుపడ్డాయి. ఒకటిసర్వపక్షాలు గలఈశాసనసభపట్లను మరొకటి కాంగ్రెసుపట్లను రాష్ట్రంలోని సర్వకులమతాలవారందరికీ నేను సేవచెయ్యాలి. అందువల్ల కర్తవ్యనిర్వహణలో గట్టి చిక్కువచ్చింది. కొన్ని వివరాలను ఇక్కడ చెప్పరాదు.

సుమారు 10 మాసాలు మనం అంతా కలసి పనిచేశాం. మాఅనుభవాలన్నీ శాసనసభ్యులందరికీ విశదంగా నేను చెప్పాలి. ఈ అనుభవాలు అనేక రకాలు. ఆక్షేపణలను విమర్శలనుమన్నించుచూ పార్టీలో ఎవరికీ అసంతృప్తి కలగకుండా వ్యవహరించాలని యత్నించినాము, కాని ఇది చాలా కష్టమైపోయింది. శాసనసభ్యుల సహకారం లభించగలదనీ, నాకు వారు. తోడ్పడతారనే దృఢవిశ్వాసంతో పనిచేశాను. అయితే పూర్తిగా నాకు ఆశాభంగంకాలేదు. మాసంతర్వాతమాసంగడుపుతూ వచ్చాను. పరిపాలనా కార్యక్రమంలో పార్టీలో సామరస్యానికేయత్నించాను. ఒక్క మరకదుళ్ళ విషయంలో తప్ప మిగతా అన్ని విషయాలలోనూ నాతో పార్టీ భేదించలేదు. ఈ మరకదుళ్ళ విషయంలో ఒక్కమిత్రుడు మాత్రం మొదట భిన్నాభిప్రాయం తెలుపుతూ నాకు జాబువ్రాశాడు. అతడు స్వయంగా పైనా నాతో చర్చించలేదు. ఈ విషయంలో పైనా కేసలం వ్యర్థంగా మేము పోరాడడంలేదు.

మధ్యనిషేధన రాష్ట్రంఅంతటా ప్రవేశపెట్టాలని కొందరు పట్టుబట్టారు. దానిపై చర్చలు జరిగాయి. జమీందారీ బిల్లు విషయంలో కొంత భేదాభిప్రాయం ఉంది. అయినప్పటికీ మొత్తానికి అందరూ బాధ్యతను గుర్తించి మా బిల్లును అంగీకరించారు. ఈ విధంగా ముఖ్య విషయాలన్నిటిలోనూ ఈ శాసనసభ మాకు తోడ్పడింది.

మేము పదవులను అంటిపెట్టుకున్నామని మమ్మల్ని కొందరు నిందించినప్పుడు మా పరిస్థితి గురించి వివరీకరించాం కాని అసాధారణ పరిస్థితులలో మేము పదవులలోనే ఉండవలసి వచ్చింది. 93 వ సెక్షన్‌ను నివారించడానికి అట్లు చేయవలసి వచ్చింది. శాసనసభ్యుల అధికారాలను కాపాడ్డంకోసం నేనుచేసిన ఈ పనికి నన్ను ఈవిధంగా విధించారు. ఈ నిందలన్నీ నన్నేమీ చెయ్యలేవు. ఈ సభలో యువకులైనవారు నాతో పోరాడడం చూడగా నాకు ఆనందం కలిగింది. ఈ విధంగా వారికి నాకూ ఈ తుమశిక్షణ [illegible] చిందని చెప్పగలను. పదవులనువీడి ఇక్కడఉండడం నాకు పరమానందదాయకంగా ఉంది. నేనుపడిన అవస్థలు పడకుండా ఇప్పటిమంత్రులు తమ కర్తవ్యం నిర్వహించగలరని కోరుతున్నాను.

25 సంవత్సరాల స్వాతంత్ర్య పోరాటం అనంతరం రాష్ట్రపాలనలో మరం ఇట్టి ఉచ్ఛస్థితిలో ఉన్నాం. ఈ అనుభవాల వల్ల నాకు అలాటిదైన్యంలేదు. ఇది భవిష్యత్తును ఉత్సాహకరంగా సూచిస్తున్నది.

అవిశ్వాసం అనేది నిజంగా ఉన్నదా, ఇది ఎక్కడ పుట్టింది, ఎలా వచ్చిందీ అనేదే నేను ఆలోచిస్తున్నది. నా ప్రవర్తనపట్లగాని నా స్వభావం పట్లగాని కొందరికి సంతృప్తి ఎలా కలిగిందో తెలియదు. స్వభావాల గురించి ఒకటి చెప్తాను. వాది కొంత గంభీరప్రవృత్తి పాలనా వ్యవహారాల్లో నాతో కొందరు భేదించి వుండవచ్చునెమో ?

నేను పేదకుటుంబంలో జన్మించాను. మరొక పే



రోల్‌బాల్ కలము

1. ఆ పెనికొలంతేలుపును వాడుచున్న, రోల్‌బాల్.
2. అన్నిటికన్నా విలువైన, అరుదైన కార్బన్, కాపీ కలము కొని మీరు సాక్షిగా ప్రయోజనం పొందుము.
3. 2 సంవత్సరాలదాకా అమ్ముబడును.
4. మీ ఆంతరంగిక మీరే తెలిసి సంపు కొనవచ్చును.
5. భారతదేశమంతటను ఒక ధర. అందుస్టేషనరుల వద్ద కొనుడు.
6. ధరలు:
గోల్డ్‌సీల్ టాపుతో రు.30
క్రోమియంప్లేటెడ్ టాపుతో రు.20
సాధారణ రకం ... రు. 15
అన్నిచోట్ల డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులు కావలెను.
న్యూ కాంటినెంటల్ ట్రేడర్స్ లిమిటెడ్., బొంబాయి 19.

NEW CONTINENTAL TRADERS LTD.
BOMBAY 19 AA

IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది.

వెల సీసా ఒకటికి రు. 2/-

ఎల్లిచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు

THE SOUTH INDIAN MFG., CO., MADURA

ఏజంట్లు: రాజా డ్రగ్ స్టోర్సు, నైనియప్పనాయక్‌పేట, మద్రాసు. 3.
వీరరామ జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్సు, పెంగుబారు పిఠ.



భోజనపుతట్ట ఖాలీమైన, కొన్నిసమయములలో రుచికరమైనవంటయొక్క గుర్తు.



"ఇండియా" అనుపేరు ఎల్లప్పుడు శ్రేష్ఠమైన టయర్లయొక్క గుర్తు.

INDIA TYRES

దాదాపు రకరకంలు పేరు పొందిన

రాణిమార్కు పెంకులు



స్థాపితము మారుట 1878

మూత్రమే వాడండి
మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది
పూర్తివివరములకు

కాలికట్ టైలు కంపెనీ లిమిటెడ్ (దక్షిణమలబార్)

అన్నిచోట్లను యేజంట్లు కలరు.

మునిసిపాలిటీ చేయవద్దు

ప్రభుత్వం వారికి పేరాల పంచాయతీబోర్డువారి విజ్ఞప్తి

పేరాల, మార్చి, 22: చీరాల పేరాల పంచాయతీబోర్డు రద్దుచేసి వాటి స్థానే ఒక మునిసిపాలిటీ ఏర్పాటు చేయవలయు ననే ప్రభుత్వ సంకల్పమునకు ఆక్షేపణ లున్న తెలుపమని పేరాల పంచాయతీ బోర్డువారికి వచ్చిన నోటీసు మొన్న శ్రీ రావుల దేవేంద్రనాథంగారి అధ్యక్షతను జరిగిన పేరాల పంచాయతీబోర్డు ప్రత్యేక సమావేశములో ఆలోచనకు వచ్చినది. మ్యునిసిపాల్టీ చేయుట, అధిక సంఖ్యాకులను కార్మికులకు బీదలకు నిరుపయోగమని పంచాయతీ బోర్డులకు ప్రభుత్వము వారు త్వరలో అధిక అధికారములు సంక్రమింప చేయనున్న సమయములో, ప్రస్తుతపంచాయతీ బోర్డులనే ఉంచవలసినదని మ్యునిసిపాల్టీ నిర్మాణ విషయం విరమించవలెనని ప్రభుత్వమువారిని కోరుతూ బోర్డువారు తీర్మానించారు. ఈ తీర్మానము ప్రభుత్వమువారికి పంపారు. స్వ. వి.

126 శేర్ల గంజాయి దొంగతనము

చీరాల, మార్చి 22: సంతరావూరువద్ద గంజాయిపొలములనుండి 20 మంది బళ్ళక్కరు 6 శేర్ల గంజాయిని తస్కరించి రట. పోలీసువారు ముద్దాయిలను చోరీ ఆస్తితో పట్టుకొని, చోరీఆస్తి సుమారు 126 శేర్ల గంజాయిని వేటపాలెం ఎస్సైజు పోలీసువారి స్వాధీనముచేసి 20 మంది ముద్దాయిలను అరెస్టుచేసి బందోబస్తుతో నిన్నను ఈవూరి పోలీసుస్టేషనుకు తీసుకొని వచ్చారు. స్వ. వి.

చిత్తూరుజిల్లా ఆహారసంఘ సమావేశము

చిత్తూరు, మార్చి 23: ఈజిల్లా ఆహార సంఘము జిల్లాకలెక్టరుగారి యాజమాన్యమున సమావేశమైనది.

పట్టణములలోనుండువారికి బియ్యమును సప్లై చేయుటలో వస్త్రమునుభద్రపరచి, మిల్లులలో బియ్యమును శుద్ధముగా తయారుచేయించి సప్లైచేయవలెననీ, గ్రామములలో అధికమిల్లులు లేనందున శుభ్రమైనవస్త్రమే సప్లై చేయవలెననీ శ్రీ. ఎల్. సుందరరాజ అయ్యంగారు తెచ్చిన తీర్మాన మంగీకరింపబడినది.

పండుగలలో జాతిమత వివక్షతలేకుండా అందరకున్ను బట్టలను సప్లైచేయవలెనని ప్రభుత్వమువారికి శిఫార్సు చేయడమైనది. ఈ తీర్మానము శ్రీ. డి. రాధాకృష్ణ నాయుడుగారిచే తేబడినది.

కర్నూలు మునిసిపాలిటీ సమావేశము

కర్నూలు, మార్చి 21: స్థానిక మునిసిపల్ సంఘంవారు వైశ్యబ్యాంకు జూటూరి రామయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను సమావేశమైనారు. ఈ పట్టణంలో నీటికరువు పోగొట్టడానికి ప్రభుత్వంవారు ఫిల్టర్ బెడ్స్ మంజూరుచేసి, వాటిని పబ్లిక్ వర్క్సుశాఖవారు నిర్మించాలని సూచించిన విషయమై చర్చ జరిగింది. ఆ పనిని తమ ఎంజినీరుద్వారానే చేయించుకొనడానికి అనుమతి ఇవ్వవలసినదని ప్రభుత్వాన్ని కోరడమైనది.

మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్కాటు లక్ష్మణస్వామి మొదలియారు ఏప్రిల్ మొదటి వారంలో ఇక్కడికి వచ్చినప్పుడు వారికి పౌరసన్మానం చేయడానికి నిశ్చయించారు. స్వ. వి.

పట్టణ వార్తలు

భారతీయేతరులకు ఉద్యోగాలు

సివిలు సర్వీసులందు భారతీయేతరులకు ఉద్యోగాలిచ్చునపుడు ముందుగ పబ్లికు (సర్వీసెసు) శాఖవారి అనుమతిపొంది, కనీస నిర్ణీతకాలమునకు కంట్రాక్టుపైనే యివ్వాలని, యీలోగా భారతీయులకు ఆపనిలో శిక్షణయొసగవలెనని గవర్నరు గారు ఉత్తరువులు చేసిరి.

* * *

సిటీ ఇంప్రువుమెంటు ట్రస్టు కార్యదర్శిగ రాఘవరెడ్డిగారు (లోకలుబోర్డు ఇన్‌స్పెక్టరు) నియమింపబడిరి.

* * *

మదరాసులో రోడ్ల మరమ్మత్తు పని ముందుగ జరగాలని, రోడ్ల పనివారిని యింకోపనులకు మార్చరాదని కమిషనరు గారు ఉత్తరువు చేసిరి.

* * *

పేపరు డీలర్సు లైసెన్సు, కోటాకాగు క్రొత్తని యిచ్చుటకు, దరఖాస్తులతో పాటు పాతవికూడ దాఖలుచేస్తేకాని ఇవ్వరని, పేపరు కంట్రోలు ఆఫీసువారు ప్రకటించుచున్నారు.

ఉద్యోగుల మార్పు

ఎ. కె. అబరయ్యగారు కడప జిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

గ్రామఆహారసంఘ అధ్యక్షుని హత్య

ఉప్పరపెల్లెలో 4గురిఅరెస్టు

కర్నూలు, మార్చి 22: ఈ తాలూకా ఉప్పరపల్లె గ్రామ ఆహారసంఘ అధ్యక్షుడు ఉప్పరపల్లె సంజన్నగారిని నిన్న వారంనాడు ఎవరో హత్యచేశారు. పోలీసులు దర్యాప్తుచేసి 4 రిని అరెస్టుచేసి, రిమాండులో ఉంచారు.

కడపజిల్లా ఆహారసంఘ సమావేశం

కడప, మార్చి 23: నిన్నను ఈ జిల్లా ఆహారసంఘ సమావేశము జిల్లా కలక్టరు పాల్‌గారి అధ్యక్షతను జరిగింది. జిల్లాలో ధాన్యసేకరణ విధానము చాలా అసంతృప్తిగా ఉన్నదనీ, ఇందుకు కొంతవరకు రెవిన్యూ ఉద్యోగులుకూడ బాధ్యులనీ కలెక్టరుగారన్నారు. జిల్లాలో నెలకు 3562 టన్నుల బియ్యం, 3437 టన్నులజొన్నలు మొదలైన మెట్టధాన్యము అవసరమై ఉండగా 1000 టన్నుల బియ్యముమాత్రమే ప్రతినెల ఇతర ప్రదేశములనుండి దిగుమతి అవుచున్నదనీ, ఇంతకుకు 3900 టన్నుల బియ్యము, 2600 టన్నుల మెట్టధాన్యము మాత్రమే సేకరింపమయినదనీ తెలిపారు. రెవిన్యూ ఉద్యోగులు, అనధికారసభ్యులు, ప్రజలు, ధాన్యసేకరణ విధానములో జిల్లా అధికారులకు సహాయము చేయవలెనని కోరారు. ఒంటిమిట్టసీర్కారు రైతులకు తక్కువగా గానిగచెక్కను బట్వాడాచేయువిషయమై జిల్లా వ్యవసాయశాఖోద్యోగితో చర్చిస్తూ ప్రజలకు అత్యంత అవసరమైన విషయములలో ఆలస్యం తగ్గించాలని చెప్పారు. స్వ. వి.

ఇద్దరు పోలీసుల కాపలానుంచి జైదీ పరార్

పొన్నూరు, మార్చి 22: ఇక్కడి సబ్ జైలులోని శిఖాకొల్లి కోటేశ్వరరావు అనే ఖైదీ ఈ రోజున ఇద్దరు పోలీసుల కాపాలా తప్పించుకొని పారిపోయాడు. ఇతని వయస్సు 15 సంవత్సరాలు. ఇవ్వాళ పొద్దున ఇద్దరు పోలీసులు ఇతనిని, వంట చేయడానికని జైలునుంచి బయటకు తీసుకువచ్చారు. కొద్ది సేపట్లోనే ఇతడు పారిపోయాడు. ఇతనికోసం పోలీసులు గాలించడం ప్రారంభించారు. స్వ. వి.

పొగాకు ధరల నిర్ణయానికి కమిటీ నియామకం

గుంటూరు, మార్చి 20: రాష్ట్రీయ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ యస్. యస్. వెంకటరామన్‌గారు నిన్న నిక్కడికివచ్చారు. పొగాకుధరల విషయంగూర్చి పొగాకు వర్తకులతోనూ, పండించు రైతులతోనూ మాట్లాడారు. ధరల విషయంగూర్చి ఒక కమిటి నిర్ణయించినట్లు తెలిసింది. అందులో జిల్లా కలెక్టరు, వ్యవసాయశాఖ డైరెక్టరు, డిప్యూటి డైరెక్టర్ ఉంటారట. స్వ. వి.

తూర్పు గోదావరిజిల్లాలో మిల్లుబట్ట రేషనింగు

కాకినాడ, మార్చి 21: తూర్పు గోదావరిజిల్లా పల్లెప్రాంతాలలో మిల్లుబట్ట రేషనింగు ఏప్రిల్ 1 వ తేదీనుంచీ అమలు జరుగునని, ఏజెన్సీతాలూకాలలో తర్వాత అమలుజరుగుతుందనీ కలెక్టరుగారు ప్రకటిస్తున్నారు.

శారదానికేతనం రజతోత్సవం

స్థానిక శ్రీ శారదానికేతనం రజతోత్సవం ఏప్రిల్‌లో జరుగుతుంది. రజతోత్సవ సంఘంవారు నిజాంసంస్థాన ప్రధాని సర్ మీర్జా ఇస్మాయిల్‌ను ఆ ఉత్సవానికి ఆహ్వానించారు. స్వ. వి.

సాహితీసమితి సమావేశం

గుంటూరు, మార్చి 20: సాహితీసమితి సమావేశం ఏప్రిల్ 21, 22 తేదీలలో, అమరావతిలో శ్రీ అడివి బాపిరాజుగారి అధ్యక్షతను జరుగుతుందని తెలుస్తోంది. అప్పుడే శాలివాహన వినోదోత్సవాలుకూడా అక్కడే జరుగుతాయి.

కీ. శే. కొపరిగాం రామమూర్తి

బరంపురం, మార్చి 19: సంఘసంస్కర్తలు, వయోవృద్ధులయిన శ్రీ కొపరిగాం రామమూర్తి పంతులుగారు ఈ రోజున వారి స్వగృహమున కాలధర్మ మొందిరని తెలియచేయుటకు చింతిస్తున్నాను. వారు చాలకాలం ఆస్కా ప్లీడరీవృత్తిచేసిరి. ఈ జిల్లాలోని సంఘ సంస్కర్తలలో వీరగ్రగణ్యులు. వీరి వయసు సుమారు 75. స్వ. వి.

కుష్ఠు ★ బొల్లి

ఎలాగైనా ఉపశమనమవుతుంది. సెగ, దద్దుర్లు వ్యాధులకు తగ్గుతుంది చికిత్స: క్యాదిలాగు ఉపశమం. జి.సి. రెడ్డి. ప్రొప్రయిటరు, జి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) పాలంపురం. తూర్పుగోదావరిజిల్లా



ఇంకేమిటి బ్రిల్‌క్రీమే సందేహమెందుకు!

ఓసారి సందిట్లోనూ బ్రిల్‌క్రీమును వాడినవారిని చూడుడు. అందంగా ఆరోగ్యముగా యుండేవారి కేశములవల్ల నీవు సులువుగా తెలిసికొనవచ్చును. బ్రిల్‌క్రీమ్ కేశములను అదిమి ఉంచి మరియు అందముగా ప్రకాశింపచేయుటకు చేయును.
నేడే ఒకసీసాను కొనుము.

BRYLCREEM
THE PERFECT HAIRDRESSING
Copyright: JWT(E) LTD.

లాడ్‌టోన్



ప్యాండు ఎంతలేకవి చూడుడు.

SONGSTER
GRAMOPHONE NEEDLES

కంట్రోలుధరలు:

స్టీల్‌పిన్లు	200 లంటిలకు	రు 1/4
క్రాంజిపిన్లు	100 లంటిలకు	రు 1/-
గోల్డ్‌పిన్లు	100 లంటిలకు	రు 2/-

ఇండియాలో సోల్‌ఏజంట్లు:
స్కాట్ అండ్ పిన్‌స్టార్ లిమిటెడ్., 11. బ్రిటిష్ ఇండియాస్ట్రీట్, కలకత్తా.

J. STEAD & CO. LTD. SHEFFIELD. Engl.

మంచిరకపు చేతిగడియారములు

అన్నీ సిట్టర్లండులో తయారైనవి. గొప్ప పనితనము. ప్రతిటీ 3 యేళ్ళు హామీ. పెట్టెలో కంపెనీ అందముగా నుండును. ప్రతి గడియారముతో ఒక స్టాండర్డ్ స్ట్రాప్ లేక గొలుసు అందమైన పెట్టె పంపబడును.



No. W. 101

డ్రైట్ క్రోమం లేను (రాళ్ళు లేకుండ)		రు. 23
మంచి రకము	.. 4 రాళ్ళు	రు. 38
.. ..	7 రాళ్ళు	రు. 40
.. ..	రోల్డుగోల్డు (10 ఏళ్ల హామీ)	రు. 58
15 రాళ్ల స్టైయిలెస్ డక్కు		రు. 68
..	రోల్డుగోల్డు (10 ఏళ్ల హామీ)	రు. 88

No. W. 102

డ్రైట్ క్రోమం (రాస్కోప్ మూవ్‌మెంట్)		రు. 30
.. ..	మంచిరకం 4 రాళ్ళు	రు. 40
.. ..	7 రాళ్ళు	రు. 44
రోల్డుగోల్డు (10 ఏళ్ళ హామీ)		రు. 60
15 రాళ్ల స్టైయిలెస్ డక్కు		రు. 70
..	రోల్డుగోల్డు (10 ఏళ్ల హామీ)	రు. 90

No. W. 103

డ్రైట్ క్రోమియం లేను 4 రాళ్ల		రు. 42
మంచిరకము	7 రాళ్ల	రు. 45
రోల్డుగోల్డు (10 ఏళ్ల హామీ)		రు. 62
15 రాళ్ల స్టైయిలెస్ డక్కు		రు. 72
..	రోల్డుగోల్డు (10 ఏళ్ల హామీ)	రు. 92

పై రకాలలో దేనికైన తీసుకొనిన 12½% అదనము. ప్యాకింగ్-పోస్టేజి రద్దు రు. 0-12-0 అదనము ఏ రెండు రెప్పించినను ఉచితము. ఆర్డరు పంపునప్పుడు గడియారపు నంబ్రు తెలుపుడు.

PIONEER WATCH CO.,
(A: P:) Post Box No: 11428, Calcutta:



కఠినమైన పనులను భరించుటకు తయారుచేయబడినది

కట్టడపుపనులలో, గనులలో, రైల్వేపనులలో, ఇతర మోటు పనులలో ఉపయోగించబడే పాలు ఆ పనులను భరించే సామర్థ్యము గలిగియుండవలెను.
మేబురరము "కార్బన్ స్టీల్" అను ఉక్కును ప్రత్యేకముగా కాచి తయారు చేయబడిన మా పాలులు కఠినమైన పనులను భరించగలవు.

పెస్టన్‌జీస్, నౌరజీ నర్సాయ్ అండ్ మినహా మద్రాసు ప్రెసిడెన్సీకి డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు వి. కనకయ్యచెట్టి & కంపెనీ 105. నైనియప్ప నాయక్ వీధి. జి. టి. మదరాసు.
మెసర్సు డి. బి. మదన్ & కంపెనీ, 39. సెకండ్ లైన్ వీధి, జి.టి.మద్రాసు.

తాతావారి అగ్రికో పనిముట్లను కొనుగోలు

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్.

పరిస్థితులు వృద్ధియైనప్పుడు

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

మిక్కిలి విరివిగా లభించును

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

ఉత్తమ శైవమత గ్రంథము

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా॥ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్షా, పురాతన, వాడ మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంతనిర్దుష్టముగ ఈ గ్రంథము నిదివర కెవ్వరును ప్రచురించియుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన టీకకూడ కలదు.

ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాసు.

అన్నిబాధలను, నొప్పులను వెంటనే నివారించుటకు

కాస్పిన్

నమ్మకమైన నిరపాయకరమైన బాధానివారిణి.

ట్యూబులలో గాని, ప్యాకెట్లలో గాని దొరకును.



బెంగాల్ కెమికల్

ఏజెంట్లు: ఎస్. దేశాయ్ గౌండరు అండ్ కో, 14, బందరుకిడి, మదరాసు.

నిదర్శనాలు చూడడం ఆరోగ్యానికి భంగం. డబ్బు దండగ. జలుబు దగ్గులకు అమోఘ నివారిణి టుసనాల్ అనేక మంది యీ మందును వాడి సులభముగా రోగవిముక్తులైనారు. వీరి సలహాను అనుసరించండి.

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

కొయ్యస్క్రూలు 1/2" × 4" & 5"

ఇప్పుడు మేము 1/2" × 4"&5" కొయ్యస్క్రూలు గ్రోసు రు 0-12-0 కు మా కాంట్రాక్టరులకు సప్లయిచేయగలమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

మా యితర ప్రాడక్టులు

కొయ్యస్క్రూలు 1/2" నుండి 2" వరకు.
మెషిన్‌స్క్రూలు 1/8", 5/32", 3/16", 1/4" డయామీటర్లు.
టికామాన్ రిటెట్లు నెం. 6 నుండి 20 వరకు.

మద్రాసుకు ఏజంట్లు: మెసర్సు కన్నఓ కో, 33 కెంబుదాస్ వీధి, మద్రాసు 1.

Universal Screw Factory,
Chheharta, (Amritsar)

సుకుమారమైన చర్మానికి యెక్కువ రక్షణ కావాలి

ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూడ కూర సబ్బు Cuticura Soap కాపాడును.

కూటి కూర సబ్బు

CUTICURA SOAP



పూర్వం ఇప్పుడు
మున్ముందు

మద్యపానని షేధం పూర్తిగా ప్రతిబంధనివాడుమిగిల్చిన బ్బు ఖర్చుపెట్టకుండా దాచిపెట్టడం అతనికి నేర్పబడ్డట్లయితే పైసంఘటన సాధ్యమేయగును. ఇప్పటి హెచ్చుధరలు రాబోయే ధరలమాంద్యములవల్ల పట్టణవాసస్థులకంటె అతనికే ఎక్కువ లెబ్బతగులుతుంది. తన యిరుగుపొరుగున ఉన్న నిరక్షరాస్యుడు కొంతడబ్బు మిగిల్చుటట్లు చూడటం ప్రతి విద్యావికుని ధర్మమై యున్నది.

ఆకాలపు దగ్గరనుండి కూడ మిగిల్చే గ్రామీయులకే కొద్ది మొత్తము కూడబెట్టు విధానము తగియున్నది. కావలసిన వివరములు యీ పత్రికా సమీపమునగల పోస్టాఫీసులలో తెలిసికొనవచ్చును.

కొద్ది మొత్తము కూడబెట్టు విధానము

1. ధరలను తగ్గులో వుంచటానికి
2. ద్రవ్యోల్బణం అరికట్టటానికి.
3. ఆపదసమయంలో అక్కరకు అందించటానికి మీకులోడ్పడును.

ధనసంచయం భద్రతను
బలమును బనగూర్చును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు కొనండి

తపాలాఫీసులలో గాని గవర్నమెంటువారిచే నియమించబడిన ఆధికార నియుక్తులగు ఏజంట్లవద్దగాని, సేవింగ్సు బ్యాంకులలోగాని, పోస్టు సంపాదింపవచ్చును.

P. N. S. O. Madras. N. S 25.

అల్లూరి సూరన్న హత్యకేసు

5 గురికి ఉరిశిక్ష - ఒకరికి యావజ్జీవ ఖైదు

ఏలూరు, మార్చి 20: "ఈ హత్యాకాండ పథకమంతా ముందే అతిరహస్యతతో యోచించి, దారుణంగా అమలుజరిగింది. అందువల్ల నిందితులపై ఏ విధమైన సానుభూతిగాని, దాక్షిణ్యంగాని కన్పర్చడానికి కారణం కన్పించదు. అందువల్ల 2 వ నిందితుని మొదలు 6 వ నిందితునివరకు అందరికీ ఉరిశిక్ష విధిస్తున్నాను."

ప. గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకా అన్నదేవరపేట వాస్తవ్యుడు, ప్రముఖ కమ్మకుటుంబానికి చెందిన అల్లూరి సూరన్న (వయస్సు 50) జమీందారుగారిని గత జూలై 29 వ తేదీని హత్యచేశారని నేరం మోపబడిన 1. తన్నీరు బాపన్న, 2. తన్నీరు సూరన్న, 3. తన్నీరు రాయలయ్య, 4. తన్నీరు దొరన్న, 5. కొటారు సుబ్బారావు, 6. వందనపు చంటి అను వారిలో మొదటి నిందితునికి యావజ్జీవ శిక్షా, మిగిలిన 5 గురికి ఉరిశిక్షా విధిస్తూ, తీర్పునిస్తూ ప. గోదావరి సెషన్సుజడ్జీగారు అభిప్రాయపడ్డారు.

ఈకేసులో నిందితులూ, హత్యగావింపబడినవారూ, ఉభయులూ అన్నదేవరపేట వాస్తవ్యులు. సమీపబంధువులు, హత్యగావింపబడిన అల్లూరి సూరన్నగారు కమ్మ రసుంట, పంగిలిగ్రామముల జమీందారు భూస్వామి; పలుకుబడిగలవారు. నిందితులలో మొదటివాడైన తన్నీరు బాపన్న, సూరన్న సవితి అప్పగారి కుమారుడు. ఇద్దరి యిండ్లకూ సుమారు 100 గజాల దూరం ఉంటుంది.

2 వ, 3 వ, 4 వ నిందితులు మొదటి నిందితుని కుమారులు. 5 వ నిందితుడు 4 వ నిందితుని బంధువు. 6 వ నిందితుడు, హరిజనుడు. నాల్గవ నిందితుని మామగారివద్ద నౌకరి.

ప్రాసిక్యూషనువారు ఈక్రింది విధంగా నేరం జరిగిందని ఆరోపించారు.

ఈనేరం జరగడానికి ఒక సంవత్సరం పూర్వంనుండే సూరన్నగార్కి- మొదటి నల్గురి నిందితులకూ ఆస్తి సంబంధమైనతగాదాలవల్ల తీవ్రమైన విరోధంఉంటూండేది. అందువల్ల వారందరూ యితరులతో కలసి, సూరన్నను హత్యచేయడానికి కుట్రచేశారు. నేరం జరిగినవాడు, అనగా 29 వ జూలై రాత్రి పదిగంటల సుమారున, 2 మొదలు 6 వ నిందితులూ, ఈ కేసులో అప్రూవరు అయిన దోరిగాడున్నూ కలసి సూరన్న యింటికి వెళ్లారు. అందే దగ్గర యిండ్లన్నిటికి బయట గొళ్లాలుపెట్టారు. సూరన్న డాబా ముందున్న పందిరి పైన త్రాడుకట్టి ఒకరు డాబాపైకి ఎక్కి, మిగిలిన వాళ్ళకు తలుపుతీశారు. డాబా మీద సూరన్న మంచముమీద పరుండి వుండగా నాల్గవ నిందితుడు దొరన్న అమాంతంగా మీదపడి పీకనొక్కాడు. దాని మీద సూరన్న కెరిక్కేకలేయగా, కొటారుసుబ్బారావు నోటిమీద తువ్వాలుపెట్టి నొక్కాడు. ఇంతలో దొరన్నయేదో మందు అతని ముక్కువద్ద పెట్టాడు. తర్వాత అందరూ అతణ్ణి మంచముమీదనుండి క్రింద పరుండబెట్టి, దొరన్న లావైన కర్రనొక దాన్ని అతని కంఠంమీద పెట్టి, అతడూ, 2 వ నిందితుడు సూరన్నను చెరి ఒక వైపునా గట్టిగా నొక్కారు. దానితో సూరన్న ప్రాణాలు విడిచారు. తర్వాత వారు అతనిని కట్టివేసి ఊరిబయటనున్న మిరియాల గుంటలో చెరువు వద్దకుమోసుకుపోయారు.

అసాయంకాలమే, 3, 4 నిందితులు కొవ్వూరునుండి ఒక మోటారుకారు బేరమాడి అన్నదేవరపేట తీసికొనివచ్చి, చెరువుగట్టువద్ద ఉంచారు. కారుడ్రైవరుతో, తమబంధువురాలొక్కతె భర్తవలన చాలా బాధపడుతోందనీ, ఆమెను రక్షించేందుకు రహస్యంగా తీసికొనిపోతున్నామనీ అబద్ధం చెరువవద్దకనిపెట్టుకొనిఉండి, బాటరీలైటుఫోకస్ కనపరచగానే యింజను స్టార్టుచేసి ఉండాలని చెప్పి సిద్ధంగా ఉంచారు. కాని నిందితులు సూరన్న శవాన్ని మోసుకొని వెళ్లగానే, డ్రైవరు శవాన్ని గుర్తించి, తాను, వెంటనే కారు నడుపుకొని, పారిపోయాడు. దానిమీద నిందితులు శవాన్ని ఒక రెండెడ్లబండిమీద వేసికొని, అక్కడకు సుమారు 6 మైళ్ల దూరం ఉన్న ట్రిక్కిలంక వేసుకొనిపోయి అక్కడశవానికి రెండురాళ్ళుకట్టి గోదావరిలో పడవేశారు.

మర్నాడు సూరన్నబంధువులు వేడమీదికి పోయిచూడగా, అక్కడ సూరన్న లేకపోవడం, రక్తపు మరకలు ఉండడం, ఆతని కట్టుడుపళ్లు, చెప్పలు, చేతికర్ర అక్కడే ఉండడం చూచి, రిపోర్టు యిచ్చారు. రిపోర్టుమీద పోలీసువారు దర్యాప్తుచేసి, 3 వ నిందితుణ్ణి అరెస్టుచేయగా, అతడు ఈ కథ అంతా చెప్పి, శవాన్ని ఎక్కడ పడవేశారో చూపించాడు. దానిమీద అక్కడ వెతగ్గా. శవం దొరికింది. శవాన్ని జంగారెడ్డిగూడెం శవపరీక్షకుపంపగా శవపరీక్షలో మెడవెనుకఉండే ఎముక బ్రద్దలైందనీ, ముక్కు, నోరూ నెత్తురులో నిండి ఉన్నవని తేలింది. ఆగస్టు 3 వ తేదీని దొరగాడు. కొవ్వూరు డివిజనలు మేజస్ట్రేటు గారిముందు హాజరై, హత్యచేసిన వారిలో తానొక్కడనీ, తమనేరం అంగీకరిస్తూ వాగ్మూలం యివ్వదలిచినానని, చెప్పగా, మెజస్ట్రేటుగారు శాస్త్రప్రకారం జరపవలసిన గ్రంథం జరిపి, వాగ్మూలం తీసుకున్నారు. తర్వాత 3 వ నిందితుడూ, 5 వ నిందితుడు కూడా ఒప్పుదల వాగ్మూలాలిచ్చారు.

గాని, ప్రథమ విచారణజేసిన మేజస్ట్రేటుకోర్టులో, పైముగ్గురూ కూడా, తాము యిచ్చిన వాగ్మూలాలు అంగీకరింపలేదు.

సెషన్సుకోర్టులో దోరిగాడు మాత్రం మళ్ళీ, తానిచ్చిన నేరం ఒప్పుదల వాగ్మూలాన్ని సమర్థించుకుంటూ, సాక్ష్యం యిచ్చాడు. క్రిందికోర్టులో తాను అందుకు వ్యతిరేకంగా సాక్ష్యం యివ్వడానికి కారణం, తానూ, నిందితులూ సబుజైల్లో ఉండగా, 5 వ నిందితుడు, తన్ను నేరం ఒప్పుకో వలదని బ్రతిమాలాడనీ, అందువల్ల అలా చేశాననీ చెప్పాడు.

తమ తీర్పులో జడ్జీగారు ఈ సాక్షి యిచ్చిన సాక్ష్యమును 3, 5 నిందితులు యిచ్చిన వాగ్మూలాలు కారుడ్రైవరు యిచ్చిన సాక్ష్యమూ బలపరుస్తున్నవనీ, పైగా అతడీ కోర్టులో చెప్పిన సాక్ష్యమూ, అతడు మొట్టమొదటసారి ఈ కేసు విషయమై తెలిపిన విషయాలతో సమన్వయమవుతోందనీ, అందువల్ల అతని సాక్ష్యం నమ్మక పోవడానికి కారణాలు కనపడడం లేదనీ అన్నారు. శవపరీక్ష చేసిన డాక్టరు చనిపోయిన సూరన్న కుమారుడు బాపినీడుగార్కి స్నేహితుడనీ, మేజస్ట్రేటుగారు, బాపినీడుగారి పక్షమున అభిమానంతో పని చేశారనీ మొదట నిందితుల తరఫున గావింపబడిన సూచనలు ఏవీ అంగీకరింపజాలనన్నారు.

ప్రాసిక్యూషను సాక్ష్యమును సాక్ష్యమునుబట్టి, నేరస్థులందరిమీదా, నేరం నిస్సందేహంగా రుజువైందని అభిప్రాయపడుతున్నామన్నారు. నిందితులు సూరన్నను హత్యజేసి, హత్య యొక్క ఆచూకీ దొరకకుండా మటుమాయం చేయడానికి ప్రయత్నించారు.

అందువల్ల 2 మొదలు 6 వరకూ నిందితులు హత్యచేసి 302 శెక్షనుక్రింద నేరం చేశారనీ, మొదటి నిందితుడు హత్యకు సహాయంచేసి, 109, 302 శెక్షనులక్రింద నేరం చేసారనీ, అందరూ, నేరమును కప్పిపుచ్చడానికి ప్రయత్నించి, 201 శెక్షనుక్రింద నేరం చేశారనీ జడ్జీగారు నిర్ణయించారు.

అందువల్ల మొదటి నిందితుడికి అతడు 80 సంవత్సరాల వయస్సుదాటిన వాడవటంవల్ల 109-302 శెక్షనులక్రింద యావజ్జీవశిక్ష, 201 క్రింద 3 సంవత్సరాలూ విధించారు.

మిగిలిన నిందితులందరికీ, 201 క్రింద 3 సంవత్సరాలు, 449 శెక్షనుక్రింద 5 సంవత్సరాలూ, 302 శెక్షనుక్రింద ఉరిశిక్ష విధించారు.

ఈ కేసులో ప్రాసిక్యూషను తరఫున శ్రీ అడవి రామారావుగారు (పబ్లికుప్రాసిక్యూటరు) శ్రీ ఆర్. వి. రామారావుగార్లు పనిచేశారు.

నిందితుల తరఫున శ్రీ కాళ్ళకూరి రాజన్న, సి. హెచ్. ఎల్. వి. రమణారావు, కె. రామలింగ ముదలియార్‌గార్లు పనిచేశారు. (స్వ. వి.)

సింధు స్వతంత్ర ప్రకటన సన్నాహం

జిన్నాగారికి రాష్ట్రప్రధాని లేఖ

బొంబాయి, మార్చి 24: సింధు మంత్రివర్గ పార్లమెంటరీ సెక్రటరీలలో ఒకడు అల్లాబక్సుగారి కుమారుడు అయిన రహీంబక్సూ మొగారు నిన్న ఇక్కడికి విమానంలో వచ్చి ముస్లింలీగ అగ్రనాయకుడు జిన్నాగారికి ఒక లేఖ ఇచ్చారు. ఇది సింధు ప్రధాని ఘులాం హుస్సేన్ హిదాయతుల్లాగారు పంపిన లేఖ.

మూమ్రొగారు నేడు లీగ అగ్రనాయకుణ్ణి కలుసుకొని, సింధురాష్ట్రాన్ని ఏ పద్ధతిలో ముస్లింలీగ స్వతంత్రరాష్ట్రంగా ప్రకటించదలిచిందీ తెలియజేస్తారు.

కాంగ్రెసుతో ఆహ్రార్ల తెగతెంపులు

మజ్లీ ఆహ్రార్ల సంఘ కార్యదర్శి ప్రకటన

లాహోరు, మార్చి 24: అఖిల భారత మజ్లీ—ఆహ్రార్ల సంఘ ప్రధానకార్యదర్శి నవాబ్ జాదాసహ్రుల్లాఖాన్‌గారు ఆహ్రార్లందరూ తక్షణమే కాంగ్రెసుతో తమ సర్వసంబంధాలను తెగతెంపులు చేసుకోవలసిందని ఉత్తర్వు ప్రకటిస్తున్నాడు. కాంగ్రెసు ప్రస్తుతం దేశంలో అసాంఘిక పరిస్థితులకు తెచ్చిపెట్టిందని, అందువల్ల తామీనిర్ణయానికి వచ్చామని తెలుపుతున్నాడు.

జర్మనీ భవిష్యత్తు

మాస్కో సమావేశానికి ఇండియాప్రభుత్వ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 24: జర్మనీ భవిష్యత్తును నిర్ణయించడంలో భారతదేశానికి సంబంధం వున్నదని తాము భావిస్తున్నట్లు ఇండియాప్రభుత్వం మాస్కోలో జరుగుతున్న అగ్రరాజ్య విదేశమంత్రుల సమావేశానికి తెలిపినట్లు పండిట్ నెహ్రూ నేడు అసెంబ్లీలో ప్రకటించాడు.

జర్మనీపై జరిగిన యుద్ధంలో భారతదేశం ప్రముఖపాత్రను నిర్వహించి వుండడమే ఇందుకు కారణమని తెలియజేశారు.

అసాం సరిహద్దుప్రాంతాలకు రాయబారవర్గము

షిలాంగ్, మార్చి 24: అసామ్ సరిహద్దుప్రాంత ప్రజలతో స్నేహసుహృద్భావములను నెలకొల్పుటకు ఆప్రాంతములకొక రాయబారవర్గమును పంప అసామ్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు నిర్ణయించిరి. శాంతిక్షుణతు, ఆత్మగతుణ బాగుగా జరుగునట్లు చూచుటకు కాంగ్రెస్ సేవాదళం నొక దానిని స్థాపించుటకుగూడ సభవారు నిర్ణయించిరి.

అసాముకు సంబంధించిన సమస్యలను చర్చించుటకు ప్రధాని గోపీనాథబార్డొలాయ్, ఫఖ్రుద్దీన్ ఆలీమహమ్మద్, దేవేశ్వరశర్మగారలలోకూడిన ఒక రాయబారవర్గమును కాంగ్రెసు వర్కింగ్ కమిటీ వారివద్దకు పంప సభవారు తీర్మానించిరి.

అ. ప్రె.

లోటసు బిస్కట్లు

లోటసు బిస్కటు కంపెనీ, బెజవాడ.

విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు ఏజెంట్లు కావలెను.

వివరములకు:

రామప్రసాద్ లిమిటెడ్,
పోస్టు బాక్సు 51, 17/114, గాంధినగరం.
బెజవాడకు వ్రాయుడు.

DEAFNESS

Partial or total-complicated with head noises and other troubles - how long and what causes-cured radically and permanently in four weeks by our safe sure, world - wide reputed and tested Herbal home-treatment. Guaranteed cent per cent success. Particulars on request

Kamala Works (A P) Panchpota, Bengal.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, విశారము వాంతులు మొదలైన కేవిళ్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేకబాధలు పడుదురు. వీటి అన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా(Phillip's milk of Magnesia)వాడవలసినదని డాక్టర్లుగట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని విశారములను కలిగించుచున్న ఆమ్లంను(Acid)కడుపులోఅపాయకరమైన విధిమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్ని విశారములను కట్టించివేయును

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుచుండును. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినట్లే నోటిలోనుండు పండ్లను శుభ్రపరచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచిదుకాణములలోను కెమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలోను 12 ఔన్సుల సీసాలోను దొరకగలదు. మంచి పావనగం మూతబడుతూ కొరుకును. సుయ్యముగా గర్భిణీస్త్రీలకు యెక్కువ ఉపయోగము నోటిలో వేసుకొనగానే కరిగిపోయి విశారములను కట్టించును. V-33.

ఐ.ఎస్.ఆర్. సంపత్ అండ్ కో

. 303, తంబు చెట్టి వీధి,
జి. టి. మద్రాసు.

Tel:— "Beloved."

హెడ్డాఫీసు:—249, నాగ్ దేవిస్ట్రీట్,
బొంబాయి 3.

ఫోన్: 21665. "Tel: Sampathco"

టైన్ హుల్లగ్గు, సింకులు, రోటరీ నూనెమరలు, ఫిట్టర్ ప్రెస్ మరియు వీటి కన్నిటికి విడిభాగములు అమ్ము వ్యాపారస్థులు. మేము బెల్టింగులు, ఆస్బెస్టాస్ షీట్లు, పగ్గములు, మరియు శ్రేష్టమైన ముడి ఐరన్ స్ప్లిట్ పుల్లీలు, సాఫ్టకప్లింగులు, సెంట్రిఫ్యూగల్ పంపులు యింకా యితర మెషినరీ భాగాలుకూడ సరఫరా చేయుదుము.

రేషన్ చేయబడిన ఆహారపులోటును పూర్తిచేయుటకు

ఆహార నిర్బంధపు ఈ రోజులలో మీ ఆరోగ్యపు విషయమై ఏ ఆతురతయున్నప్పటికి దానిని సరిదిద్దుటకు మీ ఆహారమునకు స్కాట్స్ ఎమల్షన్ చేర్చుడు. స్కాట్స్ ఎమల్షన్‌లో సులభముగా జీర్ణమగు, మరియు 'ఎ', 'డి', విటమినులు ధారాళముగా గల కాడ్‌లివర్ నూనెగాక కాల్సియం, మరియు ఫాస్ఫోరస్ లవణములు చేర్చబడినవి. బరువును, చైతన్యమును క్రమేణ నిస్సందేహముగా వృద్ధి పరచును. మీ ఇంటియందుండు ప్రతివారు క్రమతప్పకుండ సేవించవలెను.

శాస్త్రీయత దత్తాంశము

సాధారణ కాడ్‌లివర్ నూనెకన్న స్కాట్స్ ఎమల్షన్ 3 రెట్లు ఫలవంతమైనది. పెరుగుదలను వృద్ధి చేయు ఇష్టు, నెయ్యి, విటిమిన్ 8 రెట్లు మేలైనది. ఎముకలను వృద్ధి పరచుటలో 4 గ్లాసుల పాలాపాలకు సమానమైనది ఒక పెద్ద టంబాలెండ స్కాట్స్ ఎమల్షన్.

స్కాట్స్ ఎమల్షన్

8 ఔన్సులు. 16 ఔన్సుల సీసాలలో అమ్మబడును.
పెద్ద సీసాలోన్న అధిక లాభము

SCOTT'S Emulsion

హోల్ సెల్ డిస్ట్రిబ్యూటర్లు: ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమి.

Copyright: Scott & Bowne Ltd.

Phone : 5078. మేము తయారుచేయుదుము. Tele : STRAINERS

ఆయిల్ యెక్సుపెల్లర్లు



హోల్ స్టాండర్డు, ఆక్టడర్సన్ టైపులు

నాణ్యమైనవి. ఖరీదులో చౌక. మరియు అన్ని రకాల యెక్సుపెల్లర్లకు విడిభాగములు గూడ దొరకును

ఉచితపు క్యాటలాగుకు వ్రాయుడు.

THE PUNJAB OIL EXPELLER Co
Brandreth Road, Lahore. 1(2 46)

డిస్పోజల్సు

గోనెసంచులు, జూట్ కాన్వాస్ స్పెషల్ గ్రేడు

ఈ క్రింది స్టోరులను కొని, తీసికొనిపోవుటకు సీలువేయబడిన టెండరులు కోరబడుచున్నవి.

I. గోనె సంచులు – దిగువ పట్టయి డిపోలగద్ద –

ఒక మణుసు సైజు—2000 కోయంబత్తూరు 1000— ఆవడి.

రెండు మణుసులసైజు—7,300—కోయంబత్తూరు.

5,000—బెంగుళూరు,
800 విశాఖపట్టణము.

II కాన్వాస్ జూట్ స్పెషల్ (గ్రేడు 'ఏ') ఎలుకలకు అలవికానివి, 27½" వెడల్పు, 1845½ గజములు, మద్రాసులో.

టెండరుపైన వ్రాయవలసినది టెండరు నెం. DRC/C 1/245 Gr. II

చేరవలసిన ఆఖరు తేదీ:—1947 ఏప్రిల్ 15—వ తేది సాయంత్రము 4 గంటలు.

అంగీకారమునకు ఆఫరులు తెరువబడియుండెడు చివరితేదీ:— 1947 మే 14—వ తేది.

షరావసు పైకము: టెండరు చేయబడిన మొత్తపు సొమ్ములో 10% ఇంపీరియల్ బ్యాంకు లేక రిజర్వు బ్యాంకు లేక ప్రభుత్వ ఖజానాలో మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) వారిపేర డిపాటు చేసి, సదరు చలానా లేదా రసీదును టెండరుతో జతపరచి పంపవలయును.

Con. 117 ఫారములోని షరతుల ననుసరించి అమ్మకములు జరుగును. సదరు ఫారము, మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) గారి ఆఫీసులో చూడవచ్చును. Con. 117 ఫారములోని షరతులను, తాను ఒప్పుకొన్నట్లుగా టెండరు దారు విస్పష్టముగా టెండరు ఫారములో తెలుపవలెను.

రెండు టెండరుఫారములు గల సెట్టు 1-కి 5 రూపాయలవంతున (యీ సొమ్ము వాపసు చేయబడదు.) నగదుగా గాని మనియార్డరు ద్వారా గాని మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగువారికి నెల్లించి ఖాళీ టెండరు ఫారములను బడయవచ్చును. ఈ ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు.

డిప్యూటీ రీజియనల్ కమిషనర్, (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ, ఎస్ప్లనేడు, మద్రాసువారి చిరునామాకు డబుల్ సీలు వేసిన కవర్లలో టెండరులు పంపబడవలెను. టెండరు పూర్తిగాని కొంతభాగంగాని, వారి యిష్టానుసారము కేటాయించు నధికారము వారికికలదు. అట్టి వారి నిర్ణయమే ఖాయమయినదిగా వుండును.

టెండరుదారులు స్టోరు 1-కి గాని స్టోర్సు 2-వు గాని లేదా రెంటికిగాని ఆఫరులు తెలుపవచ్చును. స్టోరు 1 విషయములో యావత్తు మొత్తమునకు ఆఫర్లు తీసికొనబడును. ఒక సెట్టు లాటుకుగాని ప్రత్యేకస్థలము లేదా స్థలములలో యే కొంతమొత్తమునకుగాని ఆఫరులు తీసికొనబడవు

డెలివరీ సదరు స్థలమువద్దనే యివ్వబడును. ఆఫరులు అంగీకరింపబడిన 15 రోజుల లోపున స్టోరులను తీసికొనిపోవుట పూర్తికావలెను. స్టోరుల కండిషనుగురించి ఈ ఆఫీసువారు యెట్టి బాధ్యతయు తీసికొనరు కాబట్టి, టెండరుదారులు వాటి విషయమై స్వయముగా ముందు చూచుకొనవలెను.

మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) గారికి దరఖాస్తు చేసి స్టోరులను ముందుగా తనిఖీ చేసుకొనుటకు అనుమతిపత్రములను పొందవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిలు

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

ఈ ఆఫీసు విస్టర్సు రూములో, 16—4—47 తేదిన ఉదయము 11 గంటలకు హాజరైన టెండరుదారులయొక్కయు, లేదా హాజరు కావలచిన వారి ప్రతినిధుల యొక్కయు సమక్షమున టెండర్లు తెరవబడును.



THE STEEL CORPORATION OF BENGAL LTD.
MANAGING AGENTS: BURN & CO. 12, MISSION ROW, CALCUTTA

ఎ. పి. విలయంవారి "లుకోరియా క్యూర్"
స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్య వంతులును, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.
90 మాత్రల స్ట్రాట్టు రు. 2-8-0. — ప్యాకింగ్ పోస్టేజి అదనం.
ఆయుర్వేద వైద్యనిలయం,
కాకానాడుమేట, — మచిలీపట్నం.
అన్ని మందులషాపులలో దొరుకును.



మీ బిడారు పనులకుగాను మీ యింట్లో ఒక హింద్ సైకిలును ఉంచుము.

HIND India's Own

హింద్ సైకిల్సు లిమిటెడ్ వారిచే తయారు చేయబడుచున్నవి.
మదరాసు రాజధాని సోల్ ఏజంట్సు (సంస్థానములు సహా)
దిల్సు ట్రేడింగ్ కంపెని పాలకర్లై, తిరువనవల్లి.
కాల్: 11, బాడ్రే - మదరాసు.
HC. 26 Tel

రూ. 5000 - బహుమతి
"ఆటోజెక్" (నిటమిన్ టానిక్కు) 24 గంటలలో జీవశక్తినీ, ఇలాన్నీ అద్భుతంగా పెంపొందించును. దీన్ని సేవించిన స్త్రీపురుషులు 15, 20 సంవత్సరములు లేతగా కన్పింతురు. శక్తిహీనత, అల్పజ్ఞాపకశక్తి, శారీరక దౌర్బల్యము, అవరోధిత రక్తము, చర్మవ్యాధి, నిరుత్సాహము, నీరసాక్రాంతత—వీటిలో జీవనల్ల బాధపడుచున్నను ఇంగ్లండులో హూపర్ లేబరేటరీ లిమిటెడ్ వారిచే తయారిపెట్టబడి, ప్రొఫెసర్ ఏ. సి. పార్కర్ గారి స్వంత ఆజమాయిషీక్రింద తయారుచేయబడిన ఆటోజెక్ (టానిక్కు)మీకు క్రొత్త ఆశను కలిగించును. మంచి పుష్టిగల, మాంసపుష్టి, రక్తపుష్టి, ఎముకపుష్టిలేని లక్షలకొలది పురుషార్థులకు, యిది దైవదత్తమైన మహోపకారముగా పనిచేసినది. ఆటోజెక్ పురోగించడంవల్ల నీస్వరూపంలో ఆకస్మికమైన మార్పును చూడగలవు. ఇది నుఖలాలస్యమును పెంచి, తేజస్సును హెచ్చించి, నేత్రములలో క్రొత్త కాంతిని నలకొల్పి, చెక్కిళ్లలోనూ, పెదవులలోనూ గులాబిరంగును చేకూర్చును. అతి దుర్బలుడుకూడా ఆనుదినమూ 1 టానిక్కు తిని అరిగించుకొనుటకు తగినంత ఆకలిని పెంపొందించును. కొన్ని స్త్రీ జేత్తలు అనుభవశాలలైన వైద్యులూ, యీ ఔషధప్రభావమునకు ముగ్ధులైరి. దీన్ని పుచ్చుకొన్న శతవృద్ధ యువకుడైనాడు. నీవు మరీ పన్నగావుంటే ఎముక పుచ్చుకొనుట మొదలుపెట్టిన వారమురోజులలో నీ తేజస్సు 10 టానికుల పేరునను. మృదులమై నవనవలాడే నీ చిన్ననాటి చర్మపారుపూర్యమును పంపొందించగలవు. వెంటనే 'ఆటోజెక్' సేవించుట ఆరంభించి, జీవన్ముక్తవై ఆరోగ్యశాలివై యువకుడవై శతాయుష్కుడవు.
"ఆటోజెక్" సామర్థ్యాన్ని బలపరుచుచూ యివ్వబడిన ఆరోగ్యశాస్త్రపరిజ్ఞాన, అపత్యములని ఋజువుపరచువారికి రూ 5,000 బహుమతి యివ్వబడును. పుచ్చుకోవలసిన పద్ధతులలో కూడా పిసా 2 కి నల రూ 5 మాత్రమే. (ప్యాకింగు, తపాలా ఖర్చులు ప్రత్యేకము) ఆర్డరు పంపువుడు ఆంగ్లములో మీ పేరు, చిరునామా స్పష్టముగా పెద్ద అక్షరములలో విడిగా వ్రాయుడు
పెద్ద కొమిట్టులందరి వద్దను, స్టోరులలోను దొరకును.
గమనిక:—ఏ కారణము వల్లనైనా, మీ కొమిట్టు, "ఆటోజెక్" మీకు అందించలేకపోయినచో, దయచేసి మా యాజ్ఞకింది ఇండియా ఆఫీసుకు వ్రాయుడు
THE OTOGEN DEPOT,
India Office,
27, Nicholson Road, LAHORE

Kirloskar
పేరొందిన సామానులు
- నాగళ్లు
- డికార్టికేటర్లు
- పంపులు
- ఎలెక్ట్రిక్ మోటార్లు
- క్రేన్ కషర్లు



ప్రతి చోట డీలర్లు కలరు
KIRLOSKAR BROTHERS, LTD., KIRLOSKARVADI

పైనాన్సు బిల్లు

భారత శాసనసభలో విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 24: 'వ్యాపారాభివృద్ధి పన్నుబిల్లు పెట్టుటకి లాభాల పన్ను బిల్లు విషయమై జరుగుచున్న సంభాషణల ఫలితముగూర్చి సాధ్యమైనంత త్వరలో ప్రకటన చేసెదను' అని ఇండియా ప్రభుత్వ ఆర్థిక సభ్యుడు లియాకతాలీఖాను నేడు భారత ఎసెంబ్లీలో ప్రకటించిరి.

ఈ రెండు బిల్లులు విషయమై సెలెక్టు కమిటీ సభ్యులలో భేదాభిప్రాయము లుదయించియుండెను. ఒడంబడికకై సంభాషణలు జరుగుచున్నవి. ఒడంబడిక కుదిరిన యెడల సభ్యులతీరును గుణముగా ప్రసంగించెదరని, ఒడంబడిక కుదరకపోయినయెడల మరియొక విధముగా ప్రసంగించెదరని జోషీగారు చెప్పుచు సాధ్యమైనంత త్వరలో ప్రకటన గావింపవలసినదని కోరగా సాధ్యమైనంత త్వరలో తాను సంతోషపూర్వకముగా ప్రకటన చేయునని ఆర్థిక సభ్యుడు చెప్పెను.

పైనాన్సుబిల్లుపై చర్చ

1947 సం॥ము ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభమగు సంవత్సరమునకు కేంద్రప్రభుత్వమువారు గావించిన ఆర్థిక సూచనలను అమలుచేయు బిల్లును సభవారు విచారింపవలెనని ఆర్థిక సభ్యుడు ప్రతిపాదించెను ఈ బిల్లుపై సామాన్యచ్చ నాలుగురోజులు జరుగును. బిల్లును క్లాజువారీగా విచారించి మరుది వోటు గైకొనుట మార్చి 28 వ తేదీ శుక్రవారమునాడు జరుగును.

పారిశ్రామికాభివృద్ధికి భంగము కలుగును

బీదలపై క్రొత్త పన్నులు విధింపవలసినను, ఉప్పుపన్ను రద్దుచేసినందుకును సంకేత లక్ష్మీకాంత మైత్రాగారు (కాంగ్రెసు) సంతోషము వెలిబుచ్చి, ఉప్పుపన్ను రద్దుచేసినందుకు ఆర్థిక సభ్యునికి పేరు తెచ్చుటచే చిరకాలము సంస్మరింపబడునని చెప్పెను. ఆర్థిక సూచనలలో కొన్నింటిని సంపూర్ణంగా మార్చివేయవలెనని, ఇట్లు మార్చుటవలన యెడల పారిశ్రామికాభివృద్ధికి భంగము కలుగునని ఆయన చెప్పెను. దేశములో పరోక్ష పన్నులభారము దుస్సహముగా నున్నదని; ఈ భారమును తగ్గించు సూచన లేవియు బడ్జెటులో కానరాలేదని మైత్రాగారనిరి. కేంద్ర ప్రభుత్వ గ్రాంటులు పరిగా అర్హులకు చూచుటకు ప్రభుత్వమువారికి సమర్థనము సంస్థయుండవలెనని మైత్రాగారు సూచించుచు కేంద్రప్రభుత్వమిచ్చిన గ్రాంటును బెంగాలు ప్రభుత్వ పెట్లు ఖర్చుపెట్టుచున్నదీ వివరించిరి. ఖాయిదాలు సహాయమునకై యిచ్చిన 8 కోట్లలో బెంగాలు ప్రభుత్వమువారు 64 లక్షలు మాత్రము సహాయమునకై ఖర్చుచేసిరని, తక్కినదానిని కార్యాలయ ఖర్చులకు ప్రత్యేకించిరని ఆయన చెప్పెను పోలీసు శాఖయిచ్చిన ద్రవ్యంతో పంజాబునుండి వారు యిదివరకే 1600 పశానులను కల్పించిరని (అందరు ముస్లిములు) యింకా వాలమంది మార్గములో నున్నారని ఆయన చెప్పెను. అధికారము భారతీయులకు సంక్రమింప జేయబడిన తరువాత సింధు, బెంగాలు స్వతంత్ర రాజ్యములగునను ప్రకటనలను పురస్కరించుకొని 'మేము పైనాపోవుట కిచ్ఛగింపము. భారతదేశము ఏకము, అఖండముగ నుండవలెనని మేము సర్వదా కోరుచుంటిమి. తక్కిన భారతదేశమునుండి మమ్ము బలవంతంగా ప్రత్యేకించుటకు మే మెన్నడు అంగీకరింపము' అని మైత్రాగారనిరి.

ధనికులయెడల ఈర్ష్య

ఆర్థికసభ్యుని సూచనలు ధనికులయెడల ఈర్ష్యకనుపరచినంతగా బీదలయెడల సానుభూతి కనరగుచుటలేదని సర్ కాజీ జహాంగీరుగారనిరి. న్యాయము ధర్మము లేకుండా ధనికులనుండి ద్రవ్యము రాబట్టు సూచనలను ఆర్థికసభ్యుడు గావించెనని, బడ్జెటు ప్రకటితమైన తరువాత పారిశ్రామిక సంస్థలలో విశ్వాసము చలించినదని ఆయన చెప్పెను. సాధారణంగా లోటు కనబడుచు బడ్జెటుబండరాదని ఆయన అంగీకరించుచు యుద్ధం మూలమున ప్రభుత్వశాఖల ఖర్చు పెరిగిపోవుటచేత ఈ సంవత్సరము లోటుచూపు బడ్జెటువుండుట న్యాయమే నన్నెను. ఈసంవత్సరము బడ్జెటులోటును భర్తీచేయుటకు యెడల దేశపరపతికి భంగముకలుగునని డా॥ మత్తాయి (రైల్వేసభ్యుడు) చెప్పెనందుకు సర్ కాజీ అభ్యర్థియు వలెబిచ్చి రైల్వేసభ్యుని 'పరతేనాదములు' ఖండించెను, పారిశ్రామిక సంస్థల యిబ్బందులను. అవస్థలను డా॥ మత్తాయి సరిచిపోయినట్లున్నదనిరి. పరిశ్రమలను ప్రభుత్వం వారు నశియించుకొందురను బెదరింపుల విషయమై ఆయన ప్రస్తావించుచు భారతదేశమునకు లాభం కలిగించేయెడల పరిశ్రమలను ప్రభుత్వం కపరచుకొనుటకు తమకాక్షేపము లేదనిరి. ఇటువంటి భారతదేశ పారిశ్రామిక సంస్థపతిం స్థాపించుటకు ప్రభుత్వమునకు ఆప్రతిపత్తి తెచ్చునట్టి 'నేడువలెనే' విషయమై విమర్శలు వేసుకొనుచు ప్రసంగించుచుండిరనిరి. బడ్జెటు సూచనలు ప్రకటింపబడుచున్నప్పుడు గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రచారము కాదని సర్ కాజీ గారు చెప్పుచు, భారత పారిశ్రామికులు ప్రభుత్వం వారికి అన్ని విధముల తోడ్పడుటకు సిద్ధముగానుండుగు గాని బలవంతము కొన్నటికి లొంగరనిరి. 7 సంవత్సరములకు పెట్టుబడి చార్లను ఆస్తులు కలిగియున్న వారిని వ్యాపారలాభాలపన్ను నుండి మినహాయించవలెనని హెచ్చులాభాలపన్ను కాలమును పొడిగించి యుండిన యెడల 1946-1947 సం॥మున దానిని చెల్లింప నక్కరలేనివారు క్రొత్తపన్నులనుండి మినహాయింప బడవలెనని సర్ కాజీ సూచించిరి.

ఆర్. ఎస్. ఎస్. వారిపక్షమున్న స్పీకర్ పైగు విమానము పాతబడి పోయినదని, వానిని విశ్వసించియుండవీలులేదని సర్దార్ గుర్జిత్ సింగుగారు చెప్పుచూ వెంటనే ప్రభుత్వము వారు వానిని నిరాకరించి పటియాలా విమానములకొనవలెనని చెప్పిరి. మూడు సైనిక శాఖలను ప్రభుత్వము వెంటనే జాతీయము చేయగడంగ వలెననిరి.

ఆసామాన్యము న్యాయము చేయనవెనని, ఎక్సైసుపన్నులోను, సీయాకు ఎగుమతి పన్నులోను ఆసామాన్య భాగమొసంగవలెనని శ్రీ రోహిణిపురూగ తాదరీ గారు చెప్పిరి.

మిస్ ఖుర్షీదేబేగ్ కారాబడ్జెటు సూచనలకు ప్రతికూలముగా నున్న వారి వాదములను విమర్శించి వ్యాపార లాభాలపన్ను ధనికులను పారిశ్రామికులనైనా మీ పదునని, వారు అమితంగా లాభపడి యుండిరని చెప్పెను. బీదలు కేంద్రప్రభుత్వమునకు 150 కోట్ల రూపాయలు చెల్లించుచుండిరని చెప్పుచు వారి దుస్థితి తగ్గించు సూచనలు బడ్జెటులో లేవనిరి. ఉప్పుపన్ను రద్దు చేయుటవల్ల బీదలకు యెక్కువగా సహాయము కలుగదనిరి. ఈ సమస్య అంతటి విషయమై ఆర్థికసభ్యుడు వివరించిన వైఖరికి ఆమె సంతోషించుచు అతడు తన ఉపన్యాసంలో ప్రస్తావించిన సాంఘిక లక్ష్యము నెరవేరలేదనెను.

హాజీబాదరీ ఇస్మాయేల్ గారు బడ్జెటు సూచనలను హృదయపూర్వకముగా సమర్థించి, బెంగాల్ పునరుద్ధరణకు కేంద్రప్రభుత్వము ప్రత్యేక గ్రాంటు యివ్వవలెనని, స్టర్లింగ్ నిల్వలతో యంత్రసామగ్రి దిగుమతి చేసికొనవచ్చునని ఇస్మాయిల్ గారు చెప్పుచు, పెట్టుబడి ద్రవ్యమును అన్ని రాష్ట్రములకు న్యాయంగా పంచవలెనని. వస్తువులుకూడ పెట్టిన ద్రవ్యము విషయమై విచారించుటకు ఆర్థికసభ్యుడు కమిషను యేర్పరుచుచున్నందుకు ఆయన సంతసము వెలిబుచ్చెను.

వల్లభధర హెచ్చింపవలెను

అనవసర ఖర్చు తగ్గించు మార్గములను సూచించు కమిటీ నొకదానిని వెంటనే యేర్పరుపవలెనని వెంకట సుబ్బారెడ్డిగారు (కాంగ్రెసు) కోరిరి.

వల్లభధర మణుపుకు ఒక రూపాయి పెంచవలెనని ఆయన చెప్పెను. 'చవకగాకొని ప్రియంగా అమ్ముట పరిశ్రమలు విజయవంతమగుటకు మార్గము. కాని భారతీయులు హెచ్చుధరలకు కొని తక్కువధరలకు అమ్ముచున్నారు. మద్రాసులో ఒక పడి బియ్యంధర 0 6,6 కాని ఢిల్లీలో పడి బియ్యం ధర 0-15-0 ఈ తారతమ్యము మేలా? ఈ సమస్యను ఒక్క ఆహారసభ్యుడు మాత్రమే గాక మంత్రివర్గమంతయు విచారింపవలెను' అని శ్రీ వెంకటసుబ్బారెడ్డి గారు చెప్పిరి

సభ రేపటివరకు వాయిదాపడెను.

ఆ. ప్రె.

ఏకాంతవాసశిక్షలపట్ల హైకోర్టు అసమ్మతి

చెన్నపురి, మార్చి 24: నేరస్థులకు ఏకాంతవాసశిక్షనువిధించడం మేజస్ట్రేట్లకు అలవాటవుతున్నదనీ, అట్టి శిక్షలను సామాన్యంగా విధించరాదనీ, నేడు మధ్యాహ్నం హైకోర్టులో జస్టిసుయహూఆలీ ఒక దొంగతనం కేసు అప్పీలులో తీర్పుచెప్పుతూ తమ అభిప్రాయం వెలిబుచ్చారు. మునుస్వామిఅనే జేబుకొంగకు ఎర్నాగులం స్పెషల్ ఆనరరీ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు రెండుసంవత్సరాలుశిక్షవిధిస్తూ ఇందులో ఏకాంతవాసశిక్షను కూడా విధించారు. ముద్దాయిపై శిక్షను ఒక సంవత్సరం కఠిన వరకానికి తగ్గించి జస్టిసు యహూఆలీ ఏకాంతవాసశిక్షను రద్దుపరిచారు. నేరస్థుడు ఇదివరకు శిక్షలు పొందినమాట వాస్తవమే. అయినప్పటికి, తద్వారా కఠిన దండనను విధింపవలసినప్పటికీ, అసలు కేసులో నేరానికి మించిన శిక్షను విధించరాదని జస్టిసు యహూఆలీతను తీర్పులో చెప్పారు. నేరస్థునికి పశ్చాత్తాపం కలిగించాలనే సదుద్దేశంతో విధించినప్పటికీ ఏకాంతవాసశిక్ష వల్ల దైన్యం ఏర్పడవచ్చును. అప్పుడప్పుడు మతి విరంతపవచ్చును.

పొగాకు కార్మికులపై పోలీసు కాల్పులు

చిలకలూరుపేటలో సంఘటన

గుంటూరు, మార్చి 26: చిలకలూరుపేటలోని నేషనల్ టొబాకో కంపెనీలో పనిచేసే కార్మికులు కొందరిపై పోలీసులు నిన్న సాయంత్రం కాల్పులు జరిపారు. కొందరికి గాయాలు తగిలాయి. గాయపడ్డవారిని ఇక్కడికి గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకు వచ్చారు.

ఆ కంపెనీ కార్మికులు 5 రోజులనుంచీ పస్కె చేస్తున్నారు. ఇవ్వాళ కొందరు కార్మికులు పనిలోనికి పోవ ప్రయత్నించగా మరికొందరు వారిని అడ్డగించారు. నిరోధించిన పోలీసులపై రాళ్ళురువ్వారు. దానిమీదట పోలీసులు ఏడు రౌండ్లు పేల్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చింది. జిల్లా మేజస్ట్రేటూ, పోలీసు సూపరింటెండెంటూ ఆవూరు వెళ్లి వచ్చారు. స్వ. వి.

మంత్రివర్గంలో స్త్రీలకు స్థానం

కొత్త ప్రధానికి విజ్ఞప్తి

కడప, మార్చి 23: భారత మహిళా పార్లమెంటు కడపశాఖ నాయకురాలు శ్రీమతి బి. కోటమ్మగారు ఇట్లు వ్రాస్తున్నారు:

దేశమంతటా స్త్రీలకు ప్రాధాన్యతా ప్రోత్సాహమూ ఇస్తున్నప్పటికీ, మద్రాసుకొత్త మంత్రివర్గంలో స్త్రీలకు స్థానము లేక పోవడం శోచనీయం. ఇప్పుడైనా మించిపోయినదేమీ కాదు. కొత్తప్రధాని ఇంకా నియమించకున్న మంత్రులకు తోడుగా ఒక స్త్రీని మంత్రిగా నియమించడం అవసరమనీ ముఖ్యమనీ భావించాలి. లేకపోతే రాష్ట్రంలోని స్త్రీలయోగక్షేమాలు నిర్లక్ష్యానికి గురి అవుతాయి.

FREE FREE FREE
YOUTH & MARRIAGE PROBLEMS

వివాహమైన ఏ స్త్రీగాని పురుషుడు గాని వైవాహికసమస్యల గురించి తమకు పూర్తిగా తెలియనిచో క్షేమముగా నుండ గలరా" ఈ రోజులలో స్త్రీ పురుషులకేకులు తమ ఆరోగ్యమును ఆనందమును పోగొట్టుకొనుచున్నది. కేవలము విషయపరిజ్ఞానమున వారు ఒక తరము వెనుకబడి యుండుటచేతనే, ప్రజల యోగక్షేమమునకై మేము మా పుస్తకములో సంతానము కోరిన వ్యవధిని కనుగుట, వివిధ వయసులలో పటుత్వము కాపాడుకొనువద్దతులు. మీ అంగ రూపమందలి లోపములను జయించు మార్గములు, స్త్రీ పారిశుద్ధ్యము మొదలగు వివాహ సమస్యల గురించి అమూల్య శాస్త్ర పద్ధతులను తెల్పియున్నాము. సార్థకమగు వివాహము, సంతోషకరమగు మగతనము, జవసత్వ సంపూర్ణమగు ఆరోగ్యములకు మూలాధారమగు మానవజీవితాశమును గురించి తెలిసికొనుటకు ఈ పుస్తకమును సద్వినియోగించుకొనవలసినదిగా ప్రజలను మనఃపూర్వకముగా కోరుచున్నాము. విజ్ఞానఖనియగు నీ పుస్తకము మీకు ఉచితముగా సంపగలము. మాకు వ్రాయుండి.

హైజినిక్ ప్రొడక్ట్సు
పో. బా. నెం. 145 బొంబాయి.

కావలెను

విజయనగరంలో యున్న "మహారాజావారి ఘోషా ఆసుపత్రి"లోనూ సింహాచలంలోయున్న ఆసుపత్రిలోనూ కంపౌండరులుగా పనిచేయుటకు స్త్రీలు, పురుషులుకావలెను. జీతము రు. 25-½-35. కరువుభత్యము రు. 8-8-0 అదనపు జీతము రు. 5-0-0 లు.

పి. రామచంద్రరావు,
దివాన్, విజయనగరం సంస్థానము.



వివిధకేశసౌందర్యాలంకారములు

మీ కేశములు బలముగా, తీర్చి దిద్దినట్లు ఉండవలెనంటే యీ శ్రీంధినూదిరి ప్రతిరోజు తప్పకుండా చేయవలెను.
మరికి పోవుటకుగా మీ కేశములను రోజూకు రెండుసార్లు శుభ్రముగా దువ్వుడు. కురుళ్లు, తలచర్మము శుభ్రపరచుటకుగా మర్దనచేయుడు. తడియారునట్లుగా జుట్టుమీద ఎండలో ఆరబెట్టుడు. ఆ తరువాత తలచర్మమునకు, కురుళ్ళకు లోనికి యిమకునట్లుగా 'జబాకుసుమ్'ను నొక్కి రాచినట్లయితే మీ కేశములు చక్కగా పెరుగును.

కేశసౌందర్యాలకూ రాబోవు వృద్ధికి జబాకుసుమ్
ఎ. కె. సెన్. అండ్ కాంపెనీ లిమిటెడ్ జబాకుసుమ్ హౌస్, కలకత్తా.
TGJ.4/546

మీ జేబులో రాకెట్ కలంవున్నదా?
లేకపోతే, దానికోసం ప్రయత్నించండి. వ్రాసి చూడండి: మీరాప్పుడు కొంటారు
రాకెట్ అద్భుతమైనది! సిరాబాధ లేదు!
కొగితంమీద, బట్టమీద, కొయ్యమీద, ఎక్కడబట్టికే అక్కడ.....నీటిలోనైనా సరే వ్రాస్తుంది.
ఇంతవరకు కనిపెట్టిన స్కూలు కలా లన్నిటిలోకి మిక్కిలి నొప్పది. "క్లిక్" చేసి వ్రాయండి: మళ్లీ "క్లిక్" చేసి జేబులో పెట్టుకోండి.
కలంవల్ల, పెనికిలువల్ల కలిగే ప్రయోజనమంతా వుంటుంది.....
వాటికంటె బాగా పనిచేస్తుంది:
మళ్లీ సిరాతో నింప నక్కరలేకుండా 15 సంవత్సరాలు ఉపయోగపడుతుంది.
సోల్ యింపోర్టర్లు: విడిగా ఒక్కొక్కటి రు 12-8-0.
ర్యాలీ బ్రదర్సు లిమిటెడ్ - "చెక్ హౌస్" మద్రాసు.

బెంగుళూరుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—జి. కె. వేల్ అండ్ కో, మద్రాసులో—మెసర్సు బెంగుళూరు ఫోటో స్టోర్స్, జలాల్ & సన్స్, గసి అండ్ సన్స్, ఏలెన్ అండ్ కో వారివద్దకూడ దొరకగలవు.

కుష్ఠు బొల్లి
నుఖరోగాదులకు మూడ్ గ్యారంటీ చికిత్సపొందుడు
వివరములకు: యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M.

శుభప్రద
రత్నపురుషతైలమ్
ఆంధ్రదేశమందు ప్రశస్తికెక్కినదియు నాశ్చర్యకరమగు
శ్రీ కేశవ ఫార్మసీ - రాజమండ్రి

దీనితో ప్రపంచం మీ వద్దనే వుంటుంది
Airmec
ఎయిర్‌మెక్ రేడియోలు
ఇప్పుడు యిండియాలో దిగుమతి అయినవి
మాడల్ ATS 535 W రు. 475 | మాడల్ ATS 536 W రు. 495
మద్రాసు ప్రెసిడెన్సీ, తిరువాన్కూరు, కొచ్చిన్, హైద్రాబాదు సంస్థానములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు మైసూరు యేజన్సీస్, లిమిటెడ్., 18 అంగప్పనాయక్ వీధి, జి. టి. మదరాసు.
మైసూరు ఎయిర్‌మెక్ లిమిటెడ్.
DJK 6119

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press
No. 7, Thambu Chetty Street, G. T., Madras